THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	"	14-00
3 నెలలకు	"	7-00
విడిగాపి 7	పైసలు	
ఆదివారం సంచిక 10	"	

మూడునెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

సంపుటి 18 సంచిక 88 • హైదరాబాద్ 1965 ఏప్రిల్, 5 సోమవారం 4 పేజీలు 7 పైసలు స్థాపితం: 1926 రి. నెం 92

ANDHRA PRADESH HYDERABAD

100509

బందిపోట్ల పాలన

పాటియాలా, ఏప్రిల్ 4

చైనా కమ్యూనిస్టులపాలన బందిపోట్ల పాలన. అది తన హస్తాలను టిబెటియన్‌లు, కొరియన్‌లు, వియత్‌నామీయులు, లావోనియన్‌లు, భారతీయుల రక్తంతో కళంకితం చేసుకున్నదని స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి ఎం. ఆర్. మాసానీ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

షేకబ్దుల్లా కాశ్మీర్ విషయమై చైనా సానుభూతిని సంపాదిస్తుండ దలవడాన్ని ప్రస్తావిస్తూ ఆతని చర్యలవల్ల కాశ్మీర్ కేకాదు పూర్తి భారత ఉపఖండ భద్రతకే అధిక నష్టం కలుగగలదని హెచ్చరించారు.

షేకబ్దుల్లా పాస్‌పోర్టురద్దుచేయబడుతుందా?

ఏఇతరదేశాలకు వెళ్లక హజ్ యాత్ర పూర్తిచేసుకొని తిరిగిరమ్మని

రాజధానీనగరంలో నిరుద్యోగ నిర్మూలనకు కృషి

కాంగ్రెసు వాదులలో గ్రూపులు, క్రమశిక్షణా రాహిత్యం సహించబోమని ముఖ్యమంత్రి హెచ్చరిక

హైదరాబాదు, ఏప్రిల్ 4

'దేశసాముదాయక ప్రయోజనాల దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ వాదులు గ్రూపులను, గ్రూపుతత్వాన్ని విడనాడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి చేశారు. వ్యక్తులకన్నా సంస్థ ప్రధానమన్నారు.

హైదరాబాద్ పాతనగరములోనిరుద్యోగ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ స్కీముల అమలు పరచగలదని అవసరమయినచో ఈనిమిత్తమైఎక్కువ ధనాన్ని కేటాయించగలదని ముఖ్యమంత్రి అన్నారు.

నగరంలోని కాంగ్రెస్ ఎం. ఎల్. ఎ. లు, కార్పొరేటర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇతర కాంగ్రెస్ వాదులసమావేశములో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూపైవిధంగా పేర్కొన్నారు.

[illegible] కాంగ్రెస్ కమిటి [illegible] ఎ. ఎస్. లో జరిగింది. దీనికి నగరకాంగ్రెస్‌కమిటి అధ్యక్షులు ఎం. సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

శ్రీ సత్యనారాయణ నగర కాంగ్రెస్ కమిటి చేస్తున్న పనిని వివరించారు. ఇటీవలి పౌరసన్నికలలో కాంగ్రెస్ అత్యధిక మెజారిటీతో గెలచిందని, ఈమధ్య నగర మునిసిపాలిటీకి జరిగిన రెండు ఉప ఎన్నికలలో ఒకదానిని కాంగ్రెస్ గెల్చుకున్నదని వీరు చెప్పారు. బాపట్ల మున్సిపల్ నియోజకవర్గంనుండి జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెస్ ఓడిపోవడానికి గల కారణం గ్రూపిజమేనని అన్నారు. పట్టణంలో పౌర సౌకర్యాల మెరుగు పరచడానికి కృషి జరుగుతున్నదని ఆ ప్రాంతీయ పన్నును రద్దు చేయడంవల్ల వస్తువుల ధరలు తగ్గగలవని తాము ఆశిస్తున్నామన్నారు.

ఎ. పి. సి. సి. ఉపాధ్యక్షులు శ్రీ వి. వి. రాజు మాట్లాడుతూ ఆహారపరిస్థితిని గమనించాలని ఇప్పుడే ఆహార ధాన్యాల కొరత ఉంటే మునుముందు ఈ కొరత ఇంకా ఎంత అధికంగాఉండగలదో ఊహించుకోవాలన్నారు. జనాభా పెరుగుదలవల్ల ట్రాఫిక్ పెరిగిందని మురికివాడల నిర్మూలన పథకాల అమలుపరచాలని పట్టణపురిపాలనలోని భూములక్రమబద్ధంగా నగరాన్ని అభివృద్ధి పరచే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పేరింపాలన్నారు.

ప్రధాని ఇంటిముందు ప్రదర్శనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

ప్రధాని శ్రీలాల్ బహద్దర్ శాస్త్రి ఇంటిముందు నిన్న 5 వేలమంది సివిలియన్ రక్షణోద్యోగులు ప్రదర్శనలు జరిపారు. రక్షణవ్యవస్థలనుండిసివిలియన్ ఉద్యోగుల్ని తొందరిని ప్రభుత్వము రిటెంచి చేయదలుస్తునందుకు నిరసనగా ఈ ప్రదర్శనలు జరిగాయి.

ఢిల్లీ కంటోన్మెంటునుండి పాగిన ఈ ఊరేగింపు-ప్రదర్శనలకు పార్లమెంటుసభ్యుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ నాయకత్వం వహించారు. శ్రీ బెనర్జీ ప్రధానినికలిసి ఒక మెమోరాండము సమర్పించారు.

చౌ రంగూన్ చేరిక

రంగూన్, ఏప్రిల్ 4

ధాహామీదుగా చైనా ప్రధాని చౌ ఎన్ లై నిన్న సాయింత్రం రంగూన్ చేరారు. బర్మా విప్లవ సమితి అధ్యక్షుడు జనరల్ నీవిన్‌తో ఆతడు మంతనాలు జరుపుతాడు. చౌ ఎన్ లై రంగూన్‌లో ఎన్నాళ్లు ఉంటాడో తెలియరాలేదు.

శాకాహార నగరంగా మారిన హైద్రాబాద్

మాంసవిక్రేతల హడావుడి

హైదరాబాద్, ఏప్రిల్ 4

జంటనగరాల్లో ఈ వేళ మాంస విక్రేతలు హడావుడి జరిపారు.

కాగా కోడిగుడ్లు, కాయగూరలు అధిక ధరలకు నేడు అమ్మి లాభము చేసుకున్నారు.

హైదరాబాదు కార్పొరేషన్ వారు కబేళా రుసుము హెచ్చించి వసూలు చేస్తున్నందుకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ మాంసవిక్రేతలసంఘం నేటినుండిమాంస వ్యాపారం నిలిపివేయదలిచింది.

షేకబ్దుల్లా ప్రకటనలు

తమకేమీ సంబంధములేదని అల్జీరియా ప్రభుత్వ ఖండన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

అల్జీర్సులో షేకబ్దుల్లా కావించిన ప్రకటనకు అల్జీరియా ప్రభుత్వం ఏకీభావమున్నట్లు యెంతమాత్రం అర్థం కాదనీ ఆతని ప్రకటనల అంశాలతో అల్జీరియా ప్రభుత్వానికెట్టి సంబంధమూ లేదనీ ఢిల్లీలోని అల్జీరియా రాయబారి అలీఖాదరీ నిన్న స్పష్టపరిచాడు.

కాను అల్జీరియా అధ్యక్షుడు బెన్ బెల్లాను ఇతర ప్రధాననాయకుల్ని కలిసినట్లు వారంతా కాశ్మీరులో స్వయంనిర్ణయాధికార హక్కును బలపరిచినట్లు షేకబ్దుల్లా అల్జీర్సులో ప్రకటించి ఉన్నాడు.

అస్సాంలో లక్ష 80 వేల తూర్పు పాకిస్తాన్ కాందిశీకులు

గౌహతి, ఏప్రిల్ 4

1964 జనవరినుండి తూర్పు పాకిస్తాన్ కాందిశీకులు పారిపోయివచ్చి అస్సాంలో తలదాచుకొన్నవారు 179603 గురు ఉన్నారు. జనవరిలోనే తూర్పు పాకిస్తాన్‌లో మతకల్లోలాలు చెలరేగినవి.

అస్సాం చేరుకున్న ఈకాందిశీకుల్లో 120000మందికి శిబిరాల్లో తాత్కాలికపరిహారమిచ్చారు. 82 లక్షలు ఖర్చుచేసి తమకు పరిచే అస్సాం వ్యవసాయ పథకాలకింద 8200 కుటుంబాలకు ఉపాధి కల్పించడానికి చర్యలు తీసుకోబడ్డాయి.

జైళ్ళలోని కమ్యూనిస్టు డిటెన్యూలు

ప్రభుత్వంచే రు. 16 వేల మంజూరీ

హైద్రాబాదు, ఏప్రిల్ 4

రాష్ట్రంలోని వివిధ జైళ్ళలో గల 180 మంది అతివాద కమ్యూనిస్టు డిటెన్యూలకై రాష్ట్రప్రభుత్వం రు. 115 వేల మంజూరు చేసింది. 1965 - 66 బడ్జెట్ అంచనాలలో వీరికై రు. 8 లక్షలు ఈవరకే ప్రత్యేకింపబడినవి.

ఈమొత్తం వీరి రేషన్ విశ్రాంతి అటలు వస్త్రాలు మున్నగు సౌకర్యాలకై వినియోగించ బడుతుంది.

ప్రభుత్వం కోరవచ్చు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

షేకబ్దుల్లా వ్యవహారాల రాజకీయ మరియు న్యాయశాస్త్ర దృక్కోణంతో పరిశీలించిన కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం ఈతని పాస్‌పోర్టువిషయమై ఎట్టి నిర్ణయాన్ని తీసుకోవాలో మంత్రిమండలి ఎకగ్రీవ ఉపసంఘానికి వదలివేసింది.

మంత్రిమండలి ఉపసంఘము రేపుఉదయము తిరిగి సమావేశమవుతున్నది. ఈ సమావేశానంతరముగాని విదేశవ్యవహారాల మంత్రి స్వర్ణసింగ్ పార్లమెంటులో ప్రకటన చేయబోరు.

నగరతిరుగుబాటు నాయకుడు ఫిఖో పెకింగ్ వెళ్ళే అవకాశము కలదన్న వార్తలనుగూడా కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం పరిశీలించింది. ఫిఖో బ్రిటిష్‌పౌరుడుకావున ఆతనివిషయమై ప్రస్తుతం ఎట్టి నిర్ణయాన్ని తీసుకోదలవలేదు. కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశానికి ప్రధాని లాల్ బహద్దర్ శాస్త్రి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి హోంమంత్రి నందా విదేశవ్యవహారాల మంత్రి స్వర్ణసింగ్ హాజరయినారు.

షేకబ్దుల్లా విదేశాలలో సాగించే కార్యకలాపాలగూర్చి అక్కడి భారత దౌత్యప్రతినిధి వర్గాలు సరియైనసమాచారాన్ని అందివ్వలేక పోతున్నందుకు పార్టీ సమావేశంలో తీవ్రంగా విమర్శలు వచ్చాయి. షేకబ్దుల్లా కైరోలో ఉండగా అక్కడి భారత రాయబారి లిబియాలో ఉన్నాడట. లిబియాకు గూడా కైరోలోని భారత రాయబారే దౌత్యప్రతినిధిగా వ్యవహరిస్తున్నాడు.

అల్జీర్స్‌లో షేకబ్దుల్లా సమావేశం జరుగడానికి ముందే అక్కడి నుండి భారతవిదేశాంగ కార్యదర్శి సి. ఎస్. ఝా వెళ్ళిపోయాడు.

కాశ్మీరు నాయకుల సంప్రదింపులు

కాశ్మీర్ హోంమంత్రి ఖాన్ జమ్మూ-కాశ్మీర్ కాంగ్రెసు కమిటి ప్రధాన కార్యదర్శి మీర్ ఖాసిం నేడు ప్రధాని లాల్ బహద్దర్ శాస్త్రిని కలిశారు. తొలుత వీరు హోంమంత్రి నందాను కలిశారు. విదేశాలలో షేకబ్దుల్లా కార్యకలాపాల గూర్చి వీరు ప్రధానముగా చర్చించి ఉంటారని తలచబడుతున్నది.-కాశ్మీర్ లో కాంగ్రెసు సంస్థకు సంబంధించిన అంశాలుగూడా చర్చకు వచ్చాయట.

అబ్దుల్లా తిరిగి రాకపోతే?

షేకబ్దుల్లా విదేశాలలో జాతీయ వ్యతిరేక కార్యకలాపాల సాగిస్తున్నందున ఏఇతర దేశాలకు వెళ్ళక హజ్ యాత్రను పూర్తిచేసుకొని స్వదేశానికి తిరిగిరమ్మని ప్రభుత్వం కోరవచ్చని కొన్నివర్గాలు భావిస్తున్నాయి. షేకబ్దుల్లా ఒకవేళ ప్రభుత్వంయొక్క ఈ ఉత్తర్వును నిర్లక్ష్యంచేసి తృణీకరిస్తే ఏంచేయాలి అనేవిషయం గూడా నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో చర్చకువచ్చింది. అబ్దుల్లా అసలుకు భారతదేశానికే తిరిగి రాదలవకపోతే ఏంచేయాలి అనేప్రశ్నకుగూడా సమాధానాన్ని అన్వేషించాల్సి వున్నది.

చైనా భారత ప్రాదేశిక సంఘటితత్వాన్ని తన దురాక్రమణ ద్వారా దెబ్బతీయదలవడమే కాక కాశ్మీరు వివాదములో షేకబ్దుల్లాకు మద్దతు ఇస్తూభారత రాజకీయవ్యవస్థయొక్క పునాదులపైనే దెబ్బతీయ దలుస్తున్నదని ఈ వివాదములో పాకిస్తాన్‌కు మూడవపార్టీగా ప్రత్యక్షమవుతున్నదని కొన్నివర్గాలు భావిస్తున్నాయి.

సిక్కిం మహారాజా పట్టాభిషేకం

భారత ప్రభుత్వాధ్వర్యములో సిక్కిం భద్రతకు లోటురాబోదని ప్రకటన

గాంగ్‌టక్, ఏప్రిల్ 4

బౌద్ధ పరివ్రాజక వ్రాతం పవిత్ర మంత్రోచ్చారణం చేస్తుండగా ఈ ఉదయం ఛాపెల్ ప్రాసాదంలోసిక్కింరాజ్యాధిపతిగా పాల్డెన్ తొండప్ నాంగ్యల్‌కు పట్టాభిషేకం జరిగింది. నాంగ్యల్ వంశములో ఈయన 12వ వాడు.

ఈ పట్టాభిషేకోత్సవానికి అనేక దేశాల దౌత్యముఖ్యులు యితర ప్రతినిధులు హాజరయ్యారు భారత ప్రభుత్వం తరపున విదేశాంగ శాఖ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్, పదమా చారమంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి హాజరయ్యారు.

పట్టాభిషేకోత్సవానంతరందర్బారు నుద్దేశించిప్రసంగిస్తూ సిక్కిం మహారాజా భారత దేశం ఉత్తమ శాంతిసాముక్య దేశమనీ భారత ప్రభుత్వ ఆధ్వర్యాన సిక్కిం భద్రతా స్థితి సురక్షితంగా ఉంటుందనీ ఉభయదేశాల స్నేహ సంబంధాలు సుదృఢమైనవి అవిభక్తమైనవి అనీ పేర్కొన్నారు, వీలున్నంతమేరకు సాయశక్తులా ఇండియా-సిక్కిం సంబంధాలు అభివృద్ధి పరచుకోడమే సిక్కిం లక్ష్యమని ఈ సందర్భంగా మహారాజా ప్రకటించారు.

మహారాజా స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూను సంస్మరించిజోహార్లర్పించిరి.

పొరుగు రాజ్యాలైన భూటాన్, నేపాల్ లతో కూడా సిక్కిం ప్రభుత్వ స్నేహం నెరపగలదని మహారాజా తెలియజేశారు.

సిక్కింను భూలోకస్వర్గం కావించే లక్ష్యంతో దారిద్ర్యం, అజ్ఞానం, అనారోగ్యాలను సమూలముగా నిర్మూలించేవరకూ తాము విశ్రాంతి వహించబోమని సిక్కిం మహారాజా నేడు ప్రకటించారు.

సిక్కిం ప్రాచీన దేవాలయం పెమ్యాంగ్‌చ్సేలో ఈవేళ పూజా పునస్కారాలతో సంస్కార ఆరాధనలు జరిగాయి. 8వ శతాబ్దంలో భారతీయ మహాగురు పద్మసంభవులు నిర్దేశించిన ప్రకారమే నేడీ ఆరాధనలు సాగాయి.

సిక్కిం మహారాజా కిరీటధారియై సింహాసనాధిష్ఠితుడయ్యారు.

ఆఫ్రేషియా సమావేశానికి అబ్దుల్లా హాజరయ్యే వ్యవహారం

తమకు ఆమోదనీయం కాబోదని అల్జీరియాకు భారతప్రభుత్వం స్పష్టపరిచే అవకాశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

మక్కా యాత్ర పేరుపెట్టుకొని భారతదేశంనుంచివెళ్ళి తాను పర్యటిస్తున్న ప్రతిచోటా షేకబ్దుల్లా కావిస్తున్న భారత వ్యతిరేక ప్రచారాన్ని భారత శత్రుముఖ్యులతో ఆతడు కావిస్తున్న మంతనాన్ని తానే కాశ్మీర్ విముక్తఉద్యమనాయకుడు గా కావించుకుంటున్న చిత్రీకరణాన్ని భారతప్రభుత్వము తీవ్రదృష్టితో పరిశీలిస్తూనేఉన్నట్లు ఉన్నతవర్గాలద్వారా తెలుస్తున్నది. షేకబ్దుల్లా కావిస్తున్న అన్నిప్రకటనలతోపాటు తాను కాశ్మీర్ విముక్తి ఉద్యమనాయకుని హోదాలో అల్జీర్స్‌లో జరుగనున్న ఆఫ్రేషియా దేశాల శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతానంటూ షేకబ్దుల్లా కావించిన ప్రకటన కూడా ప్రభుత్వదృష్టికి వచ్చింది.

ఆఫ్రేషియారాజ్యాల సమావేశపు సన్నాహకసమావేశం జకార్తాలో జరిగినపుడు పరిశీలకులుగా విముక్తి ఉద్యమము సాగిస్తున్న దేశాలనాయకుల్ని రానీయవచ్చునని నిర్ణయింపబడినప్పటికీ ఆ అవకాశం స్వయంపాలనాధికారము అనుభవించకుండాఉన్న దేశాల్లోనేవిముక్తి ఉద్యమాలకే ప్రాధాన్యము కల్పించాలని స్పష్టపరుపబడింది కాబట్టి కాశ్మీర్‌లో షేకబ్దుల్లా నాయకత్వంవహించే విముక్తి ఉద్యమము పక్షాల ఇతర మంత్రులు, అధికారులు కూడా హాజరైనారు. ఈ చర్చలు కొనసాగగలవట.

అయూబ్‌ఖాన్ రష్యా అధ్యక్షుడు బ్రెజ్నేవ్‌ను సోమవారంనాడు కలుస్తాడు.

ఏదైనా ఉన్నదనుకుంటే అది సంయోగాలనాధికారంలేని దేశంలోనిది కాజాలదు. కాగా పరిశీలకుడుగా ఆఫ్రేషియా సమావేశానికి షేకబ్దుల్లా హాజరయ్యే అధికారం ఆతనికి ఉండదు.

ఈ అంశాన్ని స్పష్టంచేస్తూ భారత ప్రభుత్వం అల్జీరియా ప్రభుత్వానికి తెలియపరుస్తుందనీ పరిశీలకుడుగా షేకబ్దుల్లాను ఆఫ్రేషియా శిఖరాగ్ర సమావేశానికి హాజరుకానీయడం భారత ప్రభుత్వానికి ఆమోదనీయంకాదని ధ్రువపరుస్తుందనీ తెలుస్తున్నది.

ఇకపోతే షేకబ్దుల్లా పాస్‌పోర్టు రద్దుచేసినంతమాత్రాన ఆతనిని స్వదేశానికి పంపించవలసిన బాధ్యతకూడా విదేశీప్రభుత్వానికి ఉండదు కాబట్టి పాస్‌పోర్టు రద్దువల్ల కలిగేలాభము ఏమీ ఉండబోదని భావించబడుతున్నది. పైగా పాస్‌పోర్టు రద్దువల్ల షేకబ్దుల్లా, పాకిస్తాన్, చైనాలకుమ భారత వియుద్ధప్రచారాన్ని మరింతఉద్ధృతపరిచేందుకు అవకాశము హెచ్చుతుందని కూడా ఒక అభిప్రాయం లేకపోలేదు.

కాగా ప్రస్తుత పరిస్థితిలో పరిణామాలన్నింటినీ జాగ్రత్తగా పరిశీలిస్తున్న భారత ప్రభుత్వం షేకబ్దుల్లా కానెప్పుడూ భారత వ్యతిరేకవిని ప్రకటించుకోలేదు కనుక 'చైనాకు వెళ్ళేట్లయితే అది భారత వ్యతిరేకకార్యంగా ప్రభుత్వం పరిగణిస్తుంది' అని స్పష్టపరుస్తూ షేకబ్దుల్లాకు మరోస్పష్టమైన హెచ్చరిక కావించగలదనికూడా భావించబడుతున్నది.

పోలీస్‌సిబ్బంది వేతనం హెచ్చింపుసమస్య

ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని శ్రీ సంజీవయ్య ప్రకటన

భువనగిరి, ఏప్రిల్ 4

వరంగల్ జిల్లా పర్యటనకు పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ సంజీవయ్య వెళ్ళిన సందర్భంగా వరంగల్‌లో శ్రీమతి లక్ష్మీ సంజీవయ్య రక్షకభటుల పిల్లల పాఠశాలను ప్రారంభోత్సవంచేశారు. పోలీస్ పరేడ్‌కు హోంగార్డుల మార్చ్‌పాస్టును శ్రీ సంజీవయ్య తిలకించారు. ఐ.జి.పి. హోంగార్డులలోచేరినవారిని ఉద్బోధిస్తూ దేశసేవపై ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని కోరారు. పోలీస్‌సిబ్బంది వేతనాల హెచ్చింపు ప్రభుత్వ పరిశీలనలోఉన్నదని పోలీస్‌సిబ్బంది పిల్లల విద్యాసౌకర్యాలకై రాఫిల్ మరియు వెల్‌ఫేర్ ఫండ్ నుండి తోడ్పడటం జరుగుతున్నదని చెప్పారు.

శ్రీ సంజీవయ్య హైదరాబాదునగరానికి తిరిగివస్తూ రామప్పదేవాలయాన్ని యాదగిరి క్షేత్రాన్ని దర్శించారు. యాదగిరిగుట్టపై పోలీస్‌సిబ్బందికి వసతిసౌకర్యాన్ని కల్పించేవిషయం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వీరి దృష్టికి తీసికొనివచ్చారు. (మా.వి.)

శీఘ్రగతిన గృహవసతి సౌకర్యాల కల్పన

కేంద్రబోర్డు స్థాపనకు ప్రభుత్వసంకల్పం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

రాష్ట్రాలలోని గృహనిర్మాణ బోర్డుల కార్యకలాపాలను సమన్వయపరచి గృహవసతి కల్పనను త్వరిత పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం గృహనిర్మాణ కేంద్ర సంస్థ నొకటి ఏర్పాటుచేయ సంకల్పిస్తున్నది. ఈనిమిత్తమయి ఈయేడు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడం జరుగుతుంది.

పనులు గృహవసతి మంత్రాంగ వార్షిక నివేదికనుబట్టి వివిధ సాంఘిక గృహవసతి స్కీములకింద 847 వేల ఇండ్లు నిర్మించబడినవి మూడవప్రణాళిక యొక్క తొలి నాల్గు సంవత్సరాలలో గృహవసతి స్కీములపై రు. 71 57 కోట్లు ఖర్చుచేయబడినవి.

సహాయక పారిశ్రామిక గృహవసతి స్కీముకింద 1964 మార్చివరకు రు. 48.86 కోట్ల వ్యయంతో 145565 ఇండ్లు నిర్మింపబడినవి. స్వల్పాదాయ గృహవసతి స్కీముక్రింద నిర్మింపబడిన ఇండ్లు 92885. మధ్యాదాయ గృహవసతి స్కీముక్రింద 10226 ఇండ్లు నిర్మింపబడినవి.

మురికివాడల నిర్మూలన పథకం క్రింద 1956 నుండి 1964 డిసెంబరు వరకు రాష్ట్ర ప్రభుత్వాలు 11251 ఎకరాల స్థలాన్ని సేకరించి 6940 ఎకరాల అభివృద్ధి పరచినవి. ఈనిమిత్తమై రు 5.82 కోట్లు వ్యయపరచడమైంది.

బొంబాయి ఢిల్లీ కలకత్తా నాగపూర్ నిమ్‌లాలలో ప్రభుత్వ సిబ్బంది కయి మొత్తం 125612 ఇండ్లు కావాలి. ఇంకా 84572 ఇండ్లకొరత గలదు. ఢిల్లీ రాజధానిలో ప్రభుత్వ సిబ్బందికయి 68726 ఇండ్ల అవసరం కలదు.

నాలుగవ ప్రణాళికలో ఇండ్ల కొరత

నాల్గవ ప్రణాళికలో గృహవసతి కల్పన కార్యక్రమాలకయి రు.2460 కోట్లు కేటాయింపబడినవని సమాజాభివృద్ధి శాఖ ఉపమంత్రి బి. ఎస్. మూర్తి తెలిపారు. నాల్గవ ప్రణాళికాకాలములో గ్రామీణ ప్రాంతములందు 627 లక్షలు పట్టణ ప్రాంతములందు 114 లక్షల ఇండ్లు అవసరమవుతాయి. ప్రభుత్వం ఈ కాలములో 57 లక్షల ఇండ్లను నిర్మించదలుస్తున్నది.

భారతదేశములో గృహవసతి సమస్యపై ఏర్పాటయిన గోష్ఠికి ప్రారంభోత్సవము చేస్తూ శ్రీ మూర్తి పై సమాచారాన్ని తెలిపారు.

ప్రాంతీయ స్కీముల తయారీ

జిల్లాకుఒకరుచొప్పున ప్రాంతీయ అధికార్ల నియామకం

హైదరాబాద్, ఏప్రిల్ 4

నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలములో ప్రాంతీయ ప్లానుల సిద్ధంచేయడానికిగాను జిల్లాకు ఒకరు చొప్పున 20 మంది జిల్లాప్లానింగ్ ఆఫీసర్లు నియమింపబడినారు.

ఏరియా ప్లానింగ్ ఆఫీసర్లుగా వ్యవహరింపబడే వీరు తమ జిల్లా ప్రాంతాల పర్యటించి జిల్లా అధికారులు, అధికారులతోను జిల్లా పరిషత్తు పంచాయత్ సమితులతోను సంప్రదించి అవసరాలుగహించి తాత్కాలిక స్కీముల సిద్ధం చేస్తారు.

స్వర్గీయ చిట్టా బాలకృష్ణశాస్త్రి విగ్రహావిష్కరణ

హైదరాబాద్, ఏప్రిల్ 4

ఎక్సైజ్ మద్యనిషేధం, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ ఎం.ఆర్. అప్పారావు, ఏప్రిల్ 4 వ తేదీన విజయవాడ వెళ్తారు. ఆ రోజు సాయింత్రం అక్కడ జరిగే సద్గురు సంగీత సభ వార్షిక సభలో పాల్గొంటారు. మరుసటిరోజు మచిలీపట్టణంలో చిట్టా బాలకృష్ణశాస్త్రి విగ్రహాన్ని ఆవిష్కరించారు, ఆ తరువాత కప్పలదిందిలో కళారాధిక మండలి నిర్వహించే త్యాగరాజోత్సవాలలో పాల్గొంటారు. ఏప్రిల్ 6 వ తేదీన ఏలూరు వెళ్తారు. అక్కడ రాజకీయ పాఠశాలకు ప్రారంభోత్సవం చేస్తారు. ఏప్రిల్ 7 వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

అరటి, మామిడి, బొప్పాయి పండ్లనుండి పొడుల తయ్యారీ

జలగాంవ్‌లో కర్మాగారం ఉత్పత్తి చేసిన నమూనాలు ఉత్తమంగా ఉన్నవట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

చాలాకాలం ఉండేట్లు విదేశాలకు ఎగుమతి చేయడానికి అనువయ్యేట్లు అరటిపండ్లు, మామిడిపండ్లు, బొప్పాయి పండ్లను పొడుల రూపములోకి మార్చి ఉత్పత్తి చేసే కర్మాగారములో తయారైన తొలి నమూనా పొడులను పరిశీలించి సంతృప్తికరంగా ఉన్నట్లు నిపుణులు ప్రకటించారు.

మహారాష్ట్రలోని జలగాంవ్‌లో ఈ "పండ్లపొడుల" కర్మాగారం సహకార రంగంలో ఏర్పాటయింది.

ఈ కర్మాగారంలో తయారు చేసిన అరటిపండ్ల పొడి, మామిడి పొడి, బొప్పాయి పొడుల నాణ్యత ఉత్తమ స్థాయిలో ఉందనీ ఆయా ఫలాలనువాసన పీటిలోకూడా యథాప్రకారము నిక్షిప్తమై ఉందనీ నిపుణులుతెలిపారు.

ఈ పండ్లపొడులు రెండేళ్ళవరకూ యథా విలువలతో నిలువ ఉంటాయి. పుడ్డింగులు, చాకొలెట్లు, ఐస్‌క్రీంల తయారీకి ఈ పండ్లపొడులు ఉపయోగించవచ్చు.

అరటి పండ్లపొడి తయారుచేయడం ఫ్రాన్స్‌లోను, మ్యాగిసీలోను అమల్లో ఉన్నదటగాని మామిడి పండ్ల పొడి, బొప్పాయిపొడి తయారు చేయడము మాత్రం ఇదే ప్రథమమంటున్నారు.

జలగాంవ్ కర్మాగారంలో ముఖ్యముగా అరటిపండ్లపొడి ఎక్కువతయారవుతుంది.

అసలు పండ్ల నుండి పొడి తయారు చేసే కర్మాగారం ఉండాలన్నఆలోచన 1957 లో వచ్చిందట. అప్పట్లో అరటి పండ్లకాపు అత్యధికంగా ఉన్నది. కాని ఇన్‌ఫ్లుయెంజా వ్యాధినిరోకివరూకూడా ఆకాపును కోసి మార్కెటుకు పంపే అవకాశాలులేకపోయినాయి. అప్పుడు ఈ కర్మాగారం ఆలోచన వచ్చింది. ఒక రైతు 25 వేలు విరాళంఇచ్చాడు. ఆలాగే విరాళాలు వసూలై చివరకు పండ్లపొండి కర్మాగారం ప్రారంభించబడింది.

జలగాంవ్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యాన ఈ కర్మాగారానికి యంత్రాలు డెన్మార్క్‌నుండి తెప్పించబడి 12 లక్షల ఖర్చుతో 6 ఎకరాల ప్రదేశంలో ఏర్పాటు చేశారు. ఈ కర్మాగారంలో 25 టన్నుల బొప్పాయి పటా మామిడి పొడ, బొప్పాయిపొడి కూడా తయారవుతుంది.

హైదరాబాదు, ఏప్రిల్ 4

దివాన్ దేవిడీనుండి సైఫాబాద్ జూలాజికల్ పార్కువరకూ నడుస్తున్న బస్సుల్ని ఉగాదినుండి ఆర్. టి. సి. వారు పంజాగుట్టవరకూ పొడిగించారు. ఈ బస్సుల వేళలివి:

దివాన్ దేవిడీనుండి- 7-20, 8-50, 12, 3-05, 4-25.; పంజాగుట్ట నుండి- 8-05, 9-35, 12-45, 4-50, 7-10.

హిందూపూర్ ఉపఎన్నికకు కాంగ్రెస్ ప్రచారం

అనంతపురం, ఏప్రిల్ 4

హిందూపురం నుండి శాసన సభకు జరిగే ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి ప్రచారం చేసే నిమిత్తం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి, పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి హిందూపూర్‌కు రానున్నారు.

రేపు ఎ. పి. సి. సి. అధ్యక్షులు తిమ్మారెడ్డి గూడా హిందూపూర్‌కు చేరుకోగలరు.

సాగరతలం

మానవులకు ఉపయోగపడేలాగాచేసే మార్గాలు

సాగరాలలో అపార ఆహార, ఖనిజ, శక్తి సంపద ఉన్నది. సముద్ర జలములో, సముద్ర గర్భములో, సముద్రము అడుగున నేలలో ఈ సంపద దొరుకుతుంది.

సముద్రాలలోని ఉద్భిజాలు, ప్రాణికోటి ద్వారా ఆహారము లభిస్తుంది. నేడ మానవుడు చేస్తున్న పని, నాగరికతలేని నాటి మానవునివలెనే సముద్రాలలో చేతికందిన ఆహారాన్ని సేకరించటమూ, అరణ్యాలలో మృగాల్ని వేటాడిమూ మొక్కలను సేకరించటమూ మాత్రమే. తగిన కృషి చేసినట్లయితే సముద్రాలలో దొరికే ఆహారాన్ని మరింత వృద్ధి చేయవచ్చు.

భూలోకములోని ఖనిజ సంపద సర్వత్రా వ్యాపించి ఉన్నది కాబట్టి బొగ్గు, ఇనుము, రాగి, మాంగనీసు, బంగారము తదితర ఉపయోగకర ఖనిజాలు సముద్రము అడుగు నేలలో కూడా ఉంటాయి. ఇప్పటికే సముద్రాలలో అపారమైన తైల సంపద కన.

సాగరాలలో విస్తృత ఆహారాలు అపారమైనట్టివి. సముద్రాలలో లభించే బొగ్గు, తైలము వంటి వాటి ద్వారా మాత్రమే కాక సాగరాలలో, నిరంతరము ప్రవహించే అంతర్వాహినుల ద్వారా జల విద్యుచ్ఛక్తి తయారు చేయవచ్చు. సముద్ర ఉపరితలము నీటికి, లోతు నీటికి ఉష్ణోగ్రతలో వ్యత్యాసము ఉండటము, ఒక ప్రాంతము నుంచి మరొక ప్రాంతానికి నిరంతర శక్తి ప్రసారము ద్వారా విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అవకాశాలున్నాయి.

నేటి మానవకోటి అత్యవసర లక్ష్యమయిన సాగర సంపదలను వెలికి తీయాలంటే అదృష్టవశాత్తు ఇప్పటికిప్పుడే సముద్రాల లోతుల్లోకి పోవలసిన అవసరములేదు. పెచ్చు సంపద సముద్రపు మేట లోనే లభిస్తుంది.

భూగోళములో 29 శాతము నేల. [అందులో 12 శాతము వ్యవసాయయోగ్యమైన సాగుకు లాయకి అయిన భూమి. 17 శాతము పర్వతాలు, ఎడారులతో కూడినట్టిది] సముద్రపు మేట 5 శాతము వుంటుంది. తతిమ్మా 66 శాతము సముద్ర జలముతో కప్పి ఉంటుంది. సముద్రపు మేట ప్రాంతపు సహజ సంపదలని వెలికి తీయగల్గినప్పుడు మానవుని ఉత్పాదన శక్తి 50 శాతము పెరుగుతుంది.

సముద్రఆధారాలను పూర్తిగా సద్వినియోగపరచు కోవాలంటే సాగరాల అడుగు నేలను పరిశోధించవలసి వుంటుంది. సముద్రములో మునిగే వారు, జలాంతర్గాములు చేసే పరిశోధన కంటే హెచ్చుగానే చేయాలి.

సాగర గర్భములోని సహజ సంపదలను పూర్తిగా సద్వినియోగము చేసుకోబోయే ముందు సముద్రపు అడుగునేలను క్షుణ్ణంగా పరిశోధించాలి. సర్వే చేయాలి. దాని భౌతిక లక్షణాలను పూర్తిగా అవగాహన చేసుకోటానికి అనుగుణముగా, దానికి సంబంధించిన మ్యాపును తయారు చేయాలి. ఆ మ్యాపు చూచి ఎవరైన సముద్ర గర్భములో ఎక్కడికి చేరాలను కుంటారో అక్కడికి సులువుగాచేరగలగాలి. భూగర్భ, జీవశాస్త్ర పరిశోధన కూడా క్షుణ్ణంగా జరగాలి. ఇందువల్ల ఖనిజాలు ఏయే ప్రాంతాలలో ఉన్నాయో, గనులను ఎక్కడ త్రవ్వితే లాభదాయకంగా ఉంటుందో సులభముగా తెలుసుకోవచ్చు.

ప్రాథమిక దశ్యాప్తుబు పూర్తి అయిన తరువాత సముద్రపు అడుగునగానీ, దాని సమీపములోగాని పని ప్రారంభించవలసి ఉంటుంది. నీటి అడుగున పనులు చేయటానికి అవసరమయిన సాధనాలను నిర్మించుకోవాలి. ఇందుకు మూడు పద్ధతులు అవలంబించవచ్చు. ఒకటి, మనుషులు నీటిలో మునిగి పని చేయటం, రెండవది జలాంతర్గాముల ద్వారా పని చేయటము. మూడవది మనుషులు బయట ఉండి పరికరాలను నీటిలోకి పంపి పని చేయించటము.

నీటిలో మునిగే మనిషి స్కుబా గేర్ ఉపయోగించవచ్చు. (ఇది నీటిలో మునిగే వానికి గాలి సరఫరా చేసే సాధనం) దీని సహాయముతో మనిషి నీటి అడుగున స్వేచ్ఛగా సంచరించవచ్చు. లేక గాలి చొరని, నీరు చొరని దుస్తులు లోహశిరస్త్రాణము ధరించి నీటిలో మునగవచ్చు. ఈ సూటుకు నీటి పయిన ఉండే నౌక నుంచి అధిక పీడనపు దారపు గొట్టము ద్వారా గాలి సరఫరా అవుతూ వుంటుంది. గొట్టాలు, తీగెలవల్ల మనిషికి కొంచెము అసౌకర్యముగాఉన్నా ఇందువల్ల మునిగిన మనిషికి పై నున్న నౌక మధ్య నిరంతరము సంబంధము ఉంటుంది.

ఈ రెండు పద్ధతులవల్ల కూడా మనిషి నీటిలో 200 అడుగుల లోతుకు మాత్రమే మునిగి కొన్ని నిమిషాలు మాత్రమే నీటి అడుగున పని చేయగలడు. బతే గాలి కాక హీలియము, ఆమ్లజని వంటి వాతావరణపు వాయువులు సరఫరా చేసినట్లయితే మనుషులు సముద్రాలలో అడుగుదాకా వెళ్ళి గంటల తరబడి, రోజుల తరబడి పని చేయడానికి అవకాశంఉన్నట్లు తేలుతున్నది.

మరొక పద్ధతి జలాంతర్గాముల వినియోగము. జలాంతర్గాముల ద్వారా నీటిలో కొన్ని వేల అడుగుల లోతుకు వెళ్ళ వచ్చు. ఇవి పొట్టిగానూ, లావుగానూ ఉండి గంటకు అయిదు మైళ్ళ వేగంతో పయనించగలవు కాబట్టి వీటిలో ఇద్దరు మొదలు అయిదుగురుదాకా మనుషులు పయనించవచ్చు. వీరు సముద్రపుఅడుగుభాగాన్ని అక్కడి జల జంతు సంతతిని పరిశోధించవచ్చు. కొద్ది కొద్ది నిర్మాణపు పనులు చేయడానికి శాస్త్రప్రాముఖ్యముగల నమూనాలను సేకరించడానికి నీటి వెలుపలనున్నవారు వీరికి తోడ్పడగలరు.

మూడవ పద్ధతి మనుషులతోడ్పాటు లేకుండా జలాంతర్గాములనే ఇందుకు ఉపయోగించటం యాంత్రిక మనుషులు, టెలివిజన్ ద్వారా పరిశీలించే పద్ధతి లోకోమోషన్ విధానము వంటి వాటిని మనుషులులేని ఒక చిన్న నౌకలో అమర్చి నీటిలోకి వదలటము. దీన్ని దూరాన జలాంతర్గామిలో ఉండగానే నీటిపై నౌకలో ఉండిగానీ మనుషులు నడిపిస్తారు. లేదా సముద్రము అడుగు నేల మీద ఒక శాశ్వత కేంద్రాన్ని ఏర్పాటుచేసి అక్కడి నుంచి దీన్ని నడిపిస్తారు. అలాంటి నౌకకు వ్యయ ప్రయాసలతో కూడిన సురక్షిత సాధనాల అవసరము ఏమీ ఉండదు.

సముద్రము అడుగున నేలపయి శాశ్వత కేంద్రాన్ని నిర్మించటానికి సంబంధించిన ఆలోచన అసాధ్యముగా కనుపించవచ్చు. అయితే సముద్రము అడుగు నేలమీదరెండు వారాల దాకా కూడా మనిషి నివసించగలడని ఇప్పటికే శాస్త్రజ్ఞులు నిరూపించారు. ఇది కేవలము సాధ్యము కావటము మాత్రమే కాక నేడు మానవ కోటికి నిరుపయోగముగా ఉన్న సముద్ర ప్రాంతాలను సద్వినియోగ పరచుకొనే కృషికి ఈ పద్ధతి ఒకటే సరైనదిగా కనబడుతున్నది.

—....

ధాన్యం నిల్వలు తెలుపని వ్యాపారికి జైలు శిక్ష

(గోలకొండ పత్రిక విలేఖరి)

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 4

ఎల్లారావోడ్ అను గ్రామములో లాఫ్ సెట్టి నర్సింలు అను వ్యక్తి తన వద్దగల ధాన్యం నిల్వ లెక్క ఇవ్వనందున ఎల్లారెడ్డి తహసీదారు వంద్రపు పోలీసులసహాయంతో ధాన్యం నిల్వను స్వాధీనపరచుకొని పంచనామా జరిపి కేసుపెట్టారు. మున్సిఫ్ మెజిస్ట్రేట్ శ్రీ కె. వి. యల్. నర్సింహారావు ఆ వ్యక్తికి రెండు మాసముల జైలు శిక్ష 5 వందల రూపాయల జరిమానా విధిస్తూ మార్చి 31న తీర్పు ఇచ్చారు. జరిమానా చెల్లించని పక్షమున మరో నెల జైలుశిక్ష అనుభవించాలి.

బట్టల అంగడి అగ్నికి ఆహుతి

ఆరువేల రూపాయల నష్టం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 4

స్థానిక అంగడి బజారులో గల శ్రీ చిలివేరు విఠోబా అనునతని బట్టల దుకాణము మార్చి 28వ తేది రాత్రి మూడుగంటలకు అగ్నిప్రమాదమునకు గురియై దాదాపు ఆరువేలరూపాయల వెలగల గుడ్డలు కాలిపోయినవి. దుకాణములోగల విద్యుత్ తంతులను యెలుకలు కొరుకుటవల్ల కరెంటు షిక్ జరిగి ఈ అగ్నిప్రమాదము సంభవించినట్లు తెలుస్తున్నది.

గంధాలయమునకు 5 వందల విరాళం

స్థానిక శ్రీ పీతారామాంజనేయ గ్రంథాలయమునకు పట్టణ పురపాలక సంఘము అయిదు వందల రూపాయలు విరాళము యిచ్చినట్లు తెలిసినది. మహబూబునగర పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ రాజేశ్వరరెడ్డి యీ గ్రంథాలయమునకు ఒక అల్మారీ ఇచ్చుటకయి వాగ్దానము చేశారు.

మన్నెంకొండ దేవస్థాన ఆదాయము

మహబూబునగరమునకు పదిమైళ్ళ దూరములోగల మన్నెంకొండరామస్వామి ఆలయమునకు గత మాఘ పూర్ణిమకు జరిగిన ఉత్సవములో 21353 రూపాయలు 2 తులాలబంగారము 2 కిలోల వెండి వచ్చినట్లు తెలిసినది. ఈ దేవస్థాన కమిటీలో కూడా రాజకీయాలు బయలుదేరి ఈ సంవత్సరము ఆదాయము తగ్గిపోయినదని వదంతి బయలుదేరినది.

సమితి ఉపాధ్యాయ సంఘం

స్థానిక అభ్యసన మాధ్యమిక పాఠశాలలో మార్చి 28వ తేదినమహబూబునగర్ పంచాయతీ సమితి ఉపాధ్యాయ సంఘ ఎన్నికలు శ్రీ వెంకటనర్సింహాచార్యుల ఆధిపత్యములో నిర్వహింపబడి ఈ దిగువ నుదాహరించిన ప్రకారం కార్యవర్గ సభ్యులు ఎన్నుకోబడినారు:

అధ్యక్షులు వి. సుజీవన్ రావు (డిప్టీ విద్యాశాఖాధికారి), ఉపాధ్యక్షులు : హరిసోమేశ్వరరావు, కార్యదర్శి : నరసింహారావు, సహాయ కార్యదర్శి : శివదర్శనం, కోశాధిపతి శంకరయ్య.

—....

ఏప్రిల్ 5న జాతీయ నౌకాయాన దినోత్సవం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

జాతీయ నౌకాయాన ద్వితీయ వార్షికోత్సవం ఏప్రిల్ 5వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించబడుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యముకాని విదేశీ వాణిజ్యరంగంలో వాణిజ్య నౌకలు నిర్వహిస్తున్న ప్రశంసనీయ కృషిని ప్రజల దృష్టికి తేవడానికి ఈ దినోత్సవం జరుపుతున్నారు.

దేశంలోని పెద్ద రేవులు, వాణిజ్య నౌకా సంస్థలు, భారత నావికుల సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తాయి. నౌకాయానంలో ధైర్య సాహసాలను ప్రదర్శించిన ముగ్గురికి బహుమతులు యిచ్చే పథకం యీ సంవత్సరం ప్రవేశపెట్టబడింది. ఆ రోజున మూడు బహుమతులు విశేషలకు బహూకరిస్తారు.

1919 ఏప్రిల్ 5వ తేదీన భారత దేశపు తొలినౌక "రాయల్టీ" ఇంగ్లండుకు తొలిప్రయాణం చేసింది, ఆ కారణంగా నౌకాయానదినోత్సవం ఏప్రిల్ 5న నిర్వహించబడుతున్నది.

ప్రత్యేక తపాలాబిళ్ళ

ద్వితీయ జాతీయ నౌకాయాన దినోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 5వ తేదీన తంతి, తపాలాశాఖ 15 పైసల విలువగల ప్రత్యేక తపాలా బిళ్ళను జారీచేస్తుంది.

ఈ తపాలా బిళ్ళ నీలి రంగులో వుంటుంది. విశాఖపట్టణంలో మొట్టమొదట నిర్మించబడిన అదునిక అవిరి నౌక "జలఉష" చిత్రం విశాఖపట్టణం నౌకా నిర్మాణకేంద్రం చిత్రం దీనిమీద ముద్రించబడుతాయి.

—

మంథెనసమితి ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం

మంథెన, ఏప్రిల్ 4

మంథెన పంచాయితీ సమితి ఉపాధ్యాయ సంఘపు సర్వసభ్యసమావేశం ఇటీవల కరీంనగరం పరిషత్తుశాఖా ప్రతినిధి శ్రీ డి. మల్లేశం అధ్యక్షతన జరిగింది. శ్రీ పి. నారాయణ, కార్యదర్శి వార్షిక నివేదికను సమర్పించారు. 1965-66 సంవత్సరానికి ఈ క్రిందివారితో క్రొత్త కార్యవర్గం ఎన్నుకోబడింది.

అధ్యక్షులు: శ్రీ పి. నారాయణ; ఉపాధ్యక్షులు: శ్రీ ఎం. దశరథరెడ్డి; కార్యదర్శి: శ్రీ పి. రాజేశ్వరరావు; సంయుక్త కార్యదర్శి: శ్రీ ఎల్ రాజయ్య; కోశాధికారి: శ్రీ కె. కిష్టయ్య. ఆర్థిక సంఘసభ్యులుగా శ్రీయుతులు ఎస్. ప్రభాకర్, డి. మహాదేవు మరియు శ్రీమతి సి. కమలాబాయి.

విశిష్ట లక్షణాలుగల మనప్లానింగు వ్యవస్థ

వివిధ వర్గాల వారితో చర్చలు జరిపి చతుర్థ ప్రణాళికా రచనకు సన్నాహాలు

భారత దేశంలో ప్లానింగు శకం ప్రారంభమై పదిహేనేళ్ళు కావచ్చింది. ఈ ప్రణాళికా బద్ధముగా అభివృద్ధి కృషి నిర్వహించుకు 1951 మార్చి 31 న అంకురార్పణ జరిగింది. మన దేశములో ఆర్థిక సాంఘిక పునరుజ్జీవన కృషి యింతకు ముందు కనీవినీ ఎరుగని స్థాయిలో సాగుతున్నది. ఆరిత్యాజాత్యభివృద్ధి కృషి భారీ ఏత్తున నిర్వహిస్తున్నారు. అయితే భారత దేశం ప్లానింగు విధానం మూల లక్ష్యాలలో చెప్పుకోదగిన మార్పు లేకపోయినా, ఈ ఒకటిన్నర దశాబాలలో మన ప్లానింగు వ్యవస్థ కొన్ని ప్రత్యేక లక్షణాలను సంతరించుకున్నది. చతుర్థ ప్రణాళికను రూపొందించే మహత్తర కృషిలో, వివిధ వర్గాల ప్రతినిధులూ కలిసి కట్టుగా ముందుకువచ్చి ప్రణాళికా రచనకు తోడ్పడ్డారు.

చతుర్థ ప్రణాళిక ప్రాథమిక కృషిని సునిశితంగా పరిశీలిస్తే ప్లానింగు వ్యవస్థ మన దేశంలో స్థిరపడిపోయిందని రూఢి అవుతుంది. దీర్ఘ కాలిక ఆర్థిక పురోభివృద్ధి ప్రణాళికను- చతుర్థ ప్రణాళికతోసహా- రూపొందించడానికి 1962 మే లో ప్రాథమిక కృషి ప్రారంభమైంది. 1966 నుంచి 81 వరకూ, అంటే 15 ఏళ్ళ కాలంలో సాధించవచ్చిన అభివృద్ధి కృషి లక్ష్యాలను ముందుగా పరిశీలించారు. ఉక్కు, బొగ్గు, విద్యుచ్ఛక్తి భారీ ఇంజనీరింగు, మూల రసాయనాలు, రసాయనిక ఎరువులు, రవాణా, సాంకేతిక విద్యలవంటి ప్రధానమైన వాటికి చతుర్థ ప్రణాళికా లక్ష్యాలను పరిశీలించడానికి వేర్వేరు పరిశీలక బృందాలు ఏర్పాటు చేశారు.

మరు సంవత్సరంలో తదితర కార్యక్రమాలకు మొదట కేంద్రంలోనూ, తర్వాత రాష్ట్రాలలోనూ దేశ అవసరాలనూ, లభ్యంకాగల సాధన సంపత్తినీ మదింపు చేయడానికి మరికొన్ని పరిశీలక బృందాలను నెలకొల్పారు. తృతీయప్రణాళికా కార్యక్రమాలనూ, పథకాలనూ, విమర్శనాత్మక దృష్టితో పరిశీలించి, తృతీయ ప్రణాళికాంతానికి ఆ కార్యక్రమాల ప్రగతి ఏవిధంగా వుంటుందో అంచనావేసి పదిహేనేళ్ళ కాలానికి ముఖ్యంగా ఒక దశాబ్దంలో సాధించతగ్గ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని పరిశీలనలు సాగించాలని ఆ సంఘాలను కోరారు.

ఏడాది తర్వాత, ప్రాతిపదిక కృషి పత్రాలను మరింత పడపోసి యూనియను మంత్రివర్గ పరిశీలనకు 1964 చివర సగములో ఒక 16 పుటల నివేదికను తయారు చేశారు.

కేంద్ర మంత్రివర్గము ఆమోదించిన ఆ నివేదిక ఆధారముగా, 97 పేజీలుగల చతుర్థ ప్రణాళిక చిత్తు ముసాయిదా, జాతీయాభివృద్ధి మండలికి సమర్పించారు. ప్రధాన మంత్రి ఆ మండలి అధ్యక్షులు. రాష్ట్రాల ముఖ్యమంత్రులూ, కేంద్ర మంత్రి వర్గములోని సీనియరు మంత్రులూ అందులో సభ్యులు.

చతుర్థ ప్రణాళికా లక్ష్యాలు, వ్యూహము, కార్యక్రమాల పరిధి, తదితర ముఖ్యాంశాలుగల వివరణ పత్రాన్ని జాతీయాభివృద్ధి మండలి 1964 అక్టోబరులో ఆమోదించింది. ప్లానింగుసూత్రాలలో పెద్దమార్పు లేకపోయినా, ప్లానింగు విధానము ఈ సంవత్సరము ప్రారంభము నుంచీ కొత్త పంథాలో నడుస్తున్నది. చతుర్థ ప్రణాళికకు బలమైన పునాదులు వేసే నిమిత్తం, కిందటి మూడు నెలలుగా. ఆర్థిక, రాజకీయ రంగాలలోని వివిధ ప్రముఖులతో, ప్రణాళికా రచనా సంఘం సంప్రతింపులూ: చర్చలూ జరిపినది.

ప్రణాళికా విధానాలను నిర్ణయించే అత్యున్నత అధికార సంస్థ అయిన జాతీయాభివృద్ధి మండలి మన దేశములోని ప్లానింగ్ చరిత్రలో తొలిసారిగా జాతీయాభివృద్ధి వ్యవస్థ శాఖాలకు ఐదు రంగాలకు ప్రత్యేక ఉప సంఘాలను నెలకొల్పింది. అవి యివి: వ్యవసాయము, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి రవాణా, సాంఘిక సంక్షేమ శాఖలు, సాధన సంపద, కొండ ప్రాంతాలు విషయాలకు వేర్వేరుగా ఆ ఉప సంఘాలు నెలకొల్పబడ్డాయి. ఆ ఉపసంఘాలలో ముఖ్యమంత్రులూ, కేంద్ర మంత్రులూ, ఆయా విషయాలలో నిష్ణాతులైన లేక ఆయా శాఖలతో సంబంధముగల రాష్ట్ర మంత్రులూ, సభ్యులు ఈ ఉప సంఘాలు చతుర్థ ప్రణాళికలో చేర్చనున్న కార్యక్రమాలను సవివరముగా పరిశీలించాయి. ఈ సంవత్సరము ప్రారంభములో 16 రోజుల పాటు ఈ ఉప సంఘాలు సమావేశమై ప్రతి భారీ కార్యక్రమాన్నీ కూలంకషంగా పరిశీలించి, చర్చించి జాతీయాభివృద్ధి మండలికి కొన్ని సిఫార్సులు చేశాయి. చతుర్థ ప్రణాళిక ప్రతిపాదనలను సమీక్షించి, ప్రణాళికా రచయితలకు తమ అమూల్య సలహాలను ఇవ్వడానికి పార్లమెంటు సభ్యులను ఆహ్వానించడము జరిగింది. అట్టి సమావేశాలు తొమ్మిది జరిగాయి. మరి కొన్ని జరుగనున్నాయి. ప్రయివేటు పారిశ్రామికులు, ప్రవీణులయిన అనధికారులతో కూడా చర్చలు జరపడానికి ఏర్పాట్లు జరిగాయి.

రెండు నెలల క్రిందట జరిగిన సమావేశములో ప్రయివేటు పారిశ్రామిక రంగానికి సంపూర్ణ ప్రాతినిధ్యము వహించిన ప్రముఖ పారిశ్రామిక వేత్తలు ప్రణాళికపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రభుత్వము నెలకొల్ప తలపెట్టిన పరిశ్రమల యూనిట్లతో కచ్చితముగా సరిపోయేట్లుగా ప్రయివేటు పారిశ్రామికులు తమ పరిశ్రమ యూనిట్లకు కార్యక్రమాలను రూపొందించాలని ఆ సమావేశములో సూచించ బడింది. పబ్లిక్ రంగములోని కార్యక్రమాలు కూడా సమీక్షించడము జరుగుతుంది. సుమారు 86 ప్రత్యేక సంఘాలు, పరిశీలక బృందాలూ చతుర్థ ప్రణాళికా రచనకు తోడ్పడుతున్నాయి.

చతుర్థ ప్రణాళికా రచనలో ప్రణాళికా నిర్మాతలకు సహాయ పడడానికి పదిహేడు మంది అనధికార ప్రవీణులతో జాతీయ ప్రణాళికా మండలిని నెలకొల్పడము మరొక ముఖ్య సంఘటన. ప్రముఖ శాస్త్రవేత్తలూ, ఇంజినీర్లు, ఆర్థిక శాస్త్రవేత్తలూ, వ్యవసాయ ప్రవీణులూ, పారిశ్రామిక వేత్తలూ ఈ మండలిలో వుంటారు. చతుర్థ ప్రణాళికలో చేర్చే బహుముఖ కార్యక్రమాలనూ ఈ మండలి సభ్యులు విడివిడి సంఘాలుగా చీలి పరిశీలిస్తారు.

ప్రణాళికా రచన తలలోని అగ్రేసరులు 1966-71, వీలయితే 1976 వరకూ, ప్లానింగ్ వ్యవస్థను గురించి మేధావులూ, పామాన్యులూ వెలిబుచ్చిన అభిప్రాయాలను సేకరిస్తున్నారు.

దేశ అవసరాలూ, సాధన సంపత్తుల దృష్ట్యా, ఆర్థికంగా దేశాన్ని ముందుకు నడిపించడానికి ప్రణాళికను తీర్చి దిద్దే నిమిత్తం నిరంతర కృషి జరుగుతున్నది.

దేశ ప్రజల అభిప్రాయాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని, చతుర్థ ప్రణాళిక ముసాయిదాను 1965 జులై నాటికి రూపొందించి జాతీయాభివృద్ధి మండలికి సమర్పిస్తారు. రాష్ట్రాల చతుర్థ ప్రణాళికలను గురించి రాష్ట్రాల వారితో సవివర చర్చలు ఈ సంవత్సరం సెప్టెంబరు, అక్టోబరులలో జరుగుతాయి. జాతీయాభివృద్ధి మండలి 1965 నవంబరులో వాటినిపరిశీలిస్తుంది. పార్లమెంటు కూడా చతుర్థ ప్రణాళిక ముసాయిదాను చర్చిస్తుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల దృష్ట్యా అవసరమయితే ముసాయిదా ప్రణాళికలో తగిన మార్పులు చేసి 1966 ఫిబ్రవరి నాటికి జాతీయాభివృద్ధి మండలికి సమర్పిస్తారు. చతుర్థ ప్రణాళిక అమలులోకివచ్చే కాలానికి కొంచెం ముందు 1966 మార్చి ఆఖరుకు- చతుర్థ ప్రణాళిక పూర్ణ రూపము అవతరిస్తుంది.

ప్రణాళికా రచయితలు ఎవరికీ దర్శనం లభించని రాజ ప్రాసాదాలలో కూర్చుని పనిచేస్తారనీ ప్రజాభిప్రాయం వారి చెవులకు సోకనే సోకదన్న అపవాద అర్థరహితమైనదని పై సంఘటనలు ఋజువు చేస్తున్నాయి.

హైదరాబాద్- చిత్తూరు ఎక్స్‌ప్రెస్ సర్వీసు ప్రారంభం

ఉగాదినుండి గుంటూరుకు ఏర్‌కండిషన్‌డ్ బస్ కూడా

హైదరాబాదు, ఏప్రిల్ 4

రోడ్ రవాణా సంస్థకు గౌరవ ప్రతిష్ఠలార్జించి పెట్టేట్లు సామర్థ్యాన్ని పెంపొందించుకోవలసిందిగా సిబ్బందిని ఆర్. టి. సి. అధ్యక్షులు శ్రీ వి. బి. రాజు కోరారు. శ్రీరామఉగాదినాడు హైదరాబాద్ - చిత్తూరు రాత్రి ఎక్స్‌ప్రెస్ సర్వీసుకు ప్రారంభోత్సవం జరిపారు.

ఆర్. టి. సి. వారు రాత్రి ఎక్స్‌ప్రెస్ సర్వీసులు మొట్టమొదటగా ప్రారంభించి 18 మాసాలైంది. ఈ సర్వీసులు సౌకర్యకరంగా ఉంటూ ప్రజాదరణను చూరగొన్నాయి. ప్రయాణికుల అవశ్యకతల్ని గమనించి వారిపట్ల ఎక్కువ సమతాభావంతో సేవాభావంతో సిబ్బంది వ్యవహరించి ప్రయాణికుల విశ్వాసాన్ని అభిమానాన్ని చూరగొనాలని కూడా శ్రీ వి. బి. రాజు ఉద్బోధించారు. ఉగాదితోపాటు ఆర్. టి. సి. చరిత్రలో నూతనాధ్యాయాన్ని ప్రారంభించాలని శ్రీ రాజు కోరారు. సిబ్బంది రానందున ఒక్క బస్సు సర్వీసు కూడా రద్దు కారాదనీ, ఒక్క బస్సు అయినా డిపోనుండి పంపాలం ఆలస్యంగానైనా దేరరాదనీ శ్రీ రాజు సూచించారు. సిబ్బంది ప్రయాణికులపట్ల శ్రద్ధ చూపి తమ కర్తవ్యాల్ని తాము నిర్దుష్టంగా నెరవేర్చితే సిబ్బందికనువైన సౌకర్యాలన్నీ సమకూర్చడానికి ఆర్. టి. సి. కూడా సంతోషంగా అంగీకరిస్తుందని శ్రీ వి. బి. రాజు ప్రస్తావించారు.

ప్రధాన నిర్వహణాధికారి శ్రీ వి. వి. రామారావు ప్రసంగిస్తూ హైదరాబాద్ - చిత్తూర్ రాత్రి ఎక్స్‌ప్రెస్ బస్సు రాయలసీమకు ఏర్పాటవుతున్న తొలి ఆర్. టి. సి. బస్సు అన్నారు. డివిజనల్ కంట్రోలర్ శ్రీ టి. సుబ్బనరసయ్య ధన్యవాదాలర్పించారు.

ఉగాదినాడు హైదరాబాద్-చిత్తూరు ఎక్స్‌ప్రెస్ సర్వీసుతో పాటు ఆర్. టి. సి. వారు హైదరాబాద్ - గుంటూర్ల మధ్య 'అప్పర్' ఏర్‌కండిషన్‌డ్ బస్సు సర్వీసుకు కూడా ప్రారంభించారు.

హైదరాబాద్ - చిత్తూరు బస్సు హైదరాబాద్‌లో సాయంత్రం 4 గంటలకు బైలుదేరి మర్నాడు ఉదయము 7-30 కు చిత్తూరు చేరుతుంది. చిత్తూరులో తిరిగి మధ్యాహ్నం - 3-30 కు బైలుదేరి హైదరాబాద్‌కు మర్నాడు ఉదయం 7 గంటలకు చేరుతుంది.

హైదరాబాద్ - గుంటూరుఏర్‌కండిషన్‌డ్‌బస్సు హైదరాబాద్‌లోఉదయం 6-30 కు బైలుదేరి మధ్యాహ్నం 2 గంటలకు గుంటూరు చేరుతుంది. మళ్ళీ అది గుంటూరులో ఉదయం 5-30 కు బైలుదేరి మధ్యాహ్నం 1 గంటకు హైదరాబాద్ చేరుతుంది.

—

పాతకపల్లి కొండలరెడ్డి హత్యకేసు తీర్పు

ఇద్దరికి 20 సంవత్సరాలశిక్ష, మరొకనికి మూడేళ్ళ శిక్ష

(గోలకొండపత్రిక విలేఖరి)

కరీంనగరం, ఏప్రిల్ 4

కరీంనగరంజిల్లాకు చెందిన పాతకపల్లి గ్రామంలో మాజీ శాసన సభ్యులు శ్రీ కొండలరెడ్డి హత్యకేసు విచారణ జరిగి సెషన్స్ కోర్టులో మార్చి 29వ తేదీన తీర్పు ఇవ్వబడింది. ఆరుగురు వ్యక్తులు నిర్దోషులని ఋజువైనందున విడుదల చేయబడ్డారు. వెలుగండ్ల మొండి, దొడ్డి పెల్లి మల్లయ్య అనుఇద్దరికి 20 సంవత్సరముల కారాగార శిక్ష కారికంటి మల్లయ్య అనువ్యక్తి మైనరుగాఉన్నందున అతనికి మూడు సంవత్సరములశిక్షమాత్రం విధించబడినట్లు కోర్టుచే ప్రకటించబడినది. మొదటి వారిద్దరు వరంగల్ సెంట్రల్ జైలుకు మూడవ వ్యక్తిని విశాఖపట్టణము జైలుకు పంపారు.

వీరందరుసుమారు 7న్నరమాసముల నుండి రిమాండ్‌లో ఉన్నారు.

విద్యారంగంపై అధికార వికేంద్రీకరణ ఫలితాలు

చర్చించి మార్గాలు సూచించాలని మెట్టుపల్లి విద్యా మహాసభల్లో మంత్రి శ్రీ రాంచంద్రారెడ్డి అభిభాషణ

మెట్పల్లి, ఏప్రిల్ 4

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కరీంనగరం జిల్లాధ్వర్యమున మెట్టుపల్లిలో మార్చి 27, 28 తేదీల్లో విద్యా మహాసభలు జరిగినవి. రాష్ట్ర రెవెన్యూ శాఖామాత్యులు శ్రీ నూకల రామచంద్రారెడ్డి మహాసభలను ప్రారంభించారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాధ్యక్షులు శ్రీ జి. ముత్తారెడ్డి అధ్యక్షత వహించారు. విద్యామహాసభలను జరుపుటలో మెట్టుపల్లి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ డి. హనుమంతరావు ప్రత్యేకశ్రద్ధ వహించారు.

మంత్రి రామచంద్రారెడ్డి తమ ప్రారంభోపన్యాసమున "ఉపాధ్యాయ సంఘ మిత్రవరకు తమ సమస్యలను గురించి మాత్రమే చెపుతూవచ్చిందని కాని ఈసంవత్సరం వివిధ స్థలములలో విద్యా సమస్యలు కూడా చర్చించుచుండుటయెంతేని హర్షించతగినదన్నారు.

నేడు విద్యాప్రమాణములు పడిపోవుచున్నవనీ, కేవలం ఉపాధ్యాయులే ఇందుకు కారకులు కారనీ, సంఘములోని ఇతర వర్గాలు ముఖ్యంగా తలిదండ్రులు కూడా కారకులేనని వక్కాణించుచూ నేడు క్రమశిక్షణలో అనేక లోపాలు కనబడుచున్నాయనీ క్రమశిక్షణారాహిత్యమును తొలగించుటకు అందరు సమష్టిగా ప్రయత్నించవలెననీ శ్రీ రామచంద్రారెడ్డి ఉద్బోధించారు.

అధికార వికేంద్రీకరణలో విద్యపై కలిగిన ఫలితములు ఇట్టి సమావేశములో చర్చించి జాతీయ విద్యావిధానం యొక్క స్వరూపమును గురించి తమ తమ అనుభవములదృష్ట్యా ఉపాధ్యాయులే తగిన సూచనలియవలెనని, ఆంధ్ర ప్రాంతముకన్న తెలంగాణా ప్రాంతోపాధ్యాయ సంఘం చాలపటిష్టముగానున్నదని ఐక్యతతో శక్తిమంతముగా పనిచేయుచున్నదనీ సంతోషం వెల్లడించారు.

మహాసభకు సందేశమునిచ్చుచూ కరీంనగరం జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ చొక్కారావు విద్యా వ్యవస్థలో రాజకీయముల ప్రభావము కూడదని దానినరికట్టుటకు శాయశక్తులా ప్రయత్నము చేయవలెనని అన్నారు. విద్యార్థియిని పెంచుటకును విద్యార్థుల దిగజారుడుతనాన్ని పోషకులు కూడా గమనించవలెనని, నేడు పోషకుల సంఘాలు నామమాత్రశాఖాపరిష్టములయి వున్నవని విద్యాలయములకు, పోషకులమధ్య సంబంధాలు దృఢమైననాడే పరిస్థితులు చక్కబడునన్నారు.

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు శ్రీ జి. ముత్తారెడ్డి విద్యా సమస్యలపట్ల సంఘము చేసిన, చేయుచున్నకృషిని తెలుపుతూ విద్యా విధానములో ప్రణాళిక, కర్యక్రమం, వ్యవస్థ మొదలగు వానిలో ఆచరణీయమైన మార్పులు చేయటం అవసరమని పలికారు.

రెండవరోజు సమావేశమునకు శాసనమండలిసభ్యులు శ్రీ వి. పి. రామారావారి అధ్యక్షత వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీ వ్యాసతీర్థ కాలేజ్ ఆఫ్ ఎజుకేషన్ రీడర్ శ్రీ నాగరాజు, శ్రీ వామన్ రావు అంజుట్టీ (రాష్ట్రసంఘ మాజీ ప్రధాన కార్యదర్శి), ఉపాధ్యక్షులు శ్రీ సుబ్బారాయుడు "భావి విద్యాస్వరూపము" ను గురించిన చర్చలలో పాల్గొనిరి.

తమ అధ్యక్షోపన్యాసములో శ్రీ వి. పి. రామారావారి పంచాయతీ రాజ్య వ్యవస్

ప్లానింగు కమీషన్‌లో నియామకాలు

శ్రీ బి. కె. కౌలు, శ్రీ అశోకమిత్రాలకు కొత్తపదవులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

అనుభవజ్ఞులయిన ఇరువురు సీనియర్ అధికారులు శ్రీ బి. కె. కౌల్, శ్రీఅశోక మిత్రాలు ఈ నెలలో ప్లానింగు కమీషన్‌లోపదవులుస్వీకరించనున్నారు

ఎల్. ఐ. సి. మాజీఅధ్యక్షుడయిన శ్రీ కౌల్ అడిషనల్ సెక్రెటరీ హోదాలో ప్లానింగు కమీషన్ కార్యక్రమ సలహాదారుగా వుంటారు. సెన్సస్ కమీషనర్ గా పనిచేస్తున్న శ్రీ అశోకమిత్రా ప్లానింగుకమీషన్ అడిషనల్ సెక్రెటరీ అవుతారు.

వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ టి. ఆర్. శామన్ ప్లానింగు కమీషన్ కార్యదర్శి పదవి స్వీకరించ బోతున్నారు.

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత నైనా మీ కెట్టి కారణము వల్లనైన స్త్రీ పురుష సంబంధము లైన గుప్త రోగములు వచ్చిన యెడల 42 సం॥ లు అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ చౌహాన్ (GOVT REGD) గారిని సంప్రదించిన క్రొత్త యవ్వనము ను, పుష్టిని పొందగలరు. మీ కెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సజరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును. సంప్రదించు వేళలు: ఉదయం గం॥ 9 నుండి రాత్రి 9

కుల్దీప్ మెడికల్ హాల్

(1947 స్థాపితము) వాంపల్లి, పబ్లిక్ గార్డెన్ రోడ్, హైదరాబాద్

భువనగిరి ప్రాంతంలో వడగండ్లవాన: రు. లక్ష పంట నష్టం

(గోలకొండ పత్రిక విలేఖరి)

భువనగిరి, ఏప్రిల్ 4

మొన్నటి వడగండ్లవానకు భువనగిరి సమితి గ్రామాలలో సుమారు లక్ష రూపాయల విలువగల పంట నష్టమైనట్లు తెలుస్తున్నది. ఇదివరకు అధికార అంచనామాత్రం వెలువడలేదు.

టంగుటూరు, ఆలేరు, కొలనుపాక మొదలగు గ్రామాలకుచెందిన సుమారు రెండు వందల మంది రైతులు నిన్న సబ్‌కలెక్టర్‌ను సందర్శించి వారికి తమ గ్రామాలలో రాళ్ళవర్షంవల్ల సంభవించిన పంట నష్టాన్ని గురించి తెలియజేశారు.

సబ్‌కలెక్టర్ రైతుల విజ్ఞాపనను శ్రద్ధగావిని ప్రభుత్వము తగు చర్యలు గైకొనగలదని, ఈ విషయం తాము హామీనిచ్చారు.

భువనగిరి స్టేషన్‌లో మంచినీటి కొరత

భువనగిరి రైలుస్టేషన్‌లో మంచి నీరు దొరకక ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారు. ఇంతకుముందు ఒక పరియాయం ఈ విషయంపై పిర్యాదు జరిగినప్పుడు రైల్వేఅధికారులు గైకొనిన తక్షణచర్య ఫలితంగా కొంతకాలం పరిస్థితి సంతృప్తికరంగానే ఉన్నది. తిరిగి ఇప్పుడు యథాస్థితి ఏర్పడింది.

(స్వ. వి.)

లలిత సంగీతపు పోటీలు

సికింద్రాబాదు, ఏప్రిల్ 4

సికింద్రాబాదు, రైఫిల్ రేంజి (శ్రీరామ్‌నగర్) రైల్వేకాలనీలో ఈ నెలరేవు తేదీనుండి 10వ తేదీవరకు జరుగు శ్రీ సీతారామ కళ్యాణమహోత్సవముల పందర్భంగా గతంలోవలెనే ఈ ఏడాదికూడా 7వ తేదీన సాయంత్రం 6గంటలకు లలితసంగీతపు పోటీలు శ్రీ సీతారామ భక్తసమాజమువారి ఆధ్వర్యములో జరుపబడగలవని, సమాజం ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. కృష్ణమూర్తి తెలియజేస్తున్నారు.

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

పర్సంటేజ్ పద్ధతులపైన నిర్ణీతఫారములలో 20-4-1965 మంగళవారం మధ్యాహ్నం 18-0 గం॥ సీల్డుటెండర్లు స్వీకరించబడును.

పని పేరు	చెల్లించవలసిన డిపాజిట్ అంచనా ఖరీదు	సెక్యూరిటీ ధరావతు డిపాజిట్	పైకం	మొత్తం
మౌలాలి- మల్కాజ్‌గిరి మధ్య న్యూ ట్రావ్స్‌పిప్ యార్డు మరియు సికింద్రాబాద్-మన్మాడ్-మరియు సికింద్రాబాద్- ద్రోణాచలం లైన్ల మధ్యన ఛార్టులైన్ ఏర్పాటు పనికి సంబంధించి క్యాబిన్ల నిర్మాణం.	8,00,000/-	1,500/-	6,000/-	7,500/-

అగ్రిమెంటు వానియిచ్చిన తేదీ నుండి 6 మాసములలోపున పై పని పూర్తిచేయవలెను. ఇతర వివరములు, టెండర్ ఫారములు ప్రతి ఖరీదు. 2/- (రెండు రూపాయలు) చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ నుండి పొందవచ్చును.



బంకయధావిధిగా వర్షాలు కురియును!

బాను! పహజంగా వర్షాకాలం సక్రమంగా ఆరంభ మగును. కాని ఒక్కొక్క స్థలమందు సకాలంలో కావలసినప్పుడు వర్షముకురిస్తేనే వ్యవసాయానికి లాభకరం. కిర్లోస్కర్ ఎన్.డబ్లియు. 2 పంపు సహాయమున మీ అగత్యతానుసారం నీటి సరవరాచేసి రూడిగా పంట సమృద్ధిని పొందండి. ఈ పంపు ఎక్కువ నీటిని పీల్చగలిగినప్పటికిన్ని విద్యుచ్ఛక్తిగాని లేక మోటెగాని ఖర్చు తక్కువ యగును. 5 హెచ్.పి. ఇంజన్ తోడింపిగాని లేక బెల్టువల్ల పరవబడిగాని



కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్

888/2 & 8, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్

హెడ్డాఫీసు: కిర్లోస్కర్ వాడి, జిల్లా: సంగ్లి (మహారాష్ట్ర స్టేట్)

నాగార్జునసాగర్, తదితర ప్రాజెక్టులకు అమెరికన్ సహాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

ఇప్పుడు నిర్మాణంలో ఉన్న ఏడు పెద్ద నదీలోయ అభివృద్ధి పథకాలకూ, కేరళ, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో జల విద్యుచ్ఛక్తి కేంద్రాల నిర్మాణానికీ, వ్యవసాయ రీ పైనాన్స్ కార్పొరేషన్ సంస్థకూ అమెరికా ప్రభుత్వం తన పి. ఎల్. 480 నిధుల నుంచి 5 కోట్ల రూపాయల విరాళమూ, 50 కోట్ల 60 లక్షల రూపాయల మేరకుఅప్పులూ ఇస్తున్నట్లు గత బుధవారంనాడు ఢిల్లీలో ప్రకటన జరిగింది.

వీటికి సంబంధించిన ఒప్పందాలమీద ఆర్థిక శాఖలో డిప్యూటీ సెక్రెటరీ సి. ఎస్. స్వామినాథన్, ఇండియాలో అమెరికా అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ డిప్యూటి డైరక్టర్ కామన్ ఇ. నాటన్ చేవ్రాళ్ళు చేశారు.

వీటిలో మొదటి ఒప్పందం పరంగా నాగార్జునసాగర్, తుంగభద్ర, మహానది డెల్టా, కోయ్నా, కోసి, దామోదర్ వ్యాలీ, చంబల్ నదీలోయల అభివృద్ధి పథకాలకు 84 కోట్ల 90 లక్షల రూపాయలు అదనముగా ఇప్పుడు అందజేస్తారు. ఇవి ఇదివరలో సహాయం పొందిన భద్ర, కక్రపూర్, హీరాకుడ్, కుందా, మాహి కుడి కాలువ పథకాలూ కలిసి దేశములో పరదల నిరోధానికి, తోడ్పడతాయి; 25 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తాయి. 90 లక్షల ఎకరాల పొలానికి కొత్తసేద్యపు నీటి పారుదల సౌకర్యం లభిస్తుంది.

ఈ 12 ప్రాజెక్టులకుకలిపిఇదివరలో అమెరికన్ శాంతికి - ఆహారం- పథకం పరంగా 208 కోట్ల 80 లక్షల రూపాయలు లభించింది.

బుధవారంనాటి రెండవ ఋణము 18,40,00,000 రూపాయలుకరిగిరి జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టుకి లభిస్తుంది. ఇప్పటి మూడవ అప్పు: 3 కోట్ల 80 లక్షల రూపాయలు. ఇది రహండ్ నదీలోయ ప్రాజెక్టుకి ఇచ్చారు.

నల్గవ ఒప్పందం పరంగా అమెరికా ప్రభుత్వం 5,00,00,000 రూపాయలు విరాళంగా ఇచ్చింది. 1968 జూలైలో ఇండియా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యవసాయ రీఫైనాన్సు కార్పొరేషన్ వివిధ పథకాలకు పెట్టుబడులు పెట్టటానికి ఈ ధనం ఉపయోగ పడుతుంది.

శాంతికి - ఆహారం పథకంకింద డాలర్ ధనం కేటాయింపు

ఇండియాకు అమెరికాలో గోధుమ శాకతైలం అమెరికన్ అమ్మకందార్ల నుంచి కొనడానికి, ఆ కొనుగోళ్ళకు అమెరికా వ్యవసాయ శాఖవారు డాలర్ ధనం చెల్లించటానికి అమెరికా ప్రభుత్వం శాంతికి ఆహారం పథకంకింద అధికారం ఇచ్చింది.

ఈ కేటాయింపు పరంగా. ఇండియాకు 21,04,000 డాలర్లు లభిస్తాయి. దీనితో 87,718 మెట్రిక్ టన్నుల గోధుమను ఇండియా కొనవచ్చు. ఇటీవల ఇండియాలో ఆహార కొరతఏర్పడినప్పుడు పాకిస్తాన్ దిగుమతి చేసుకొంటున్నధాన్యాన్ని ఇండియాకు మరలించటం జరిగింది. దానినిఇప్పుడు తిరిగి పాకిస్తానుకు పంపటానికి ఈకొత్త కొనుగోలు ఉద్దేశించబడింది.

ఇండియాకు అమెరికా ప్రభుత్వము ఇచ్చిన మరొక కేటాయింపు పరంగా దాదాపు 85,000 మెట్రిక్ టన్నుల ప్రతి విత్తనాలూ, సోయా బీన్‌నూనెగాని, లేక వీటిలో ఏటొకటిగాని తెప్పించుకోవచ్చు. దానికి 1,00,50,000 డాలర్లు ఇవ్వబడుతున్నది.

.....

అమెరికా గోధుమనౌక బొంబాయి రాక

బొంబాయి, ఏప్రిల్ 4

అమెరికాలో 58 దినాల రేవుకార్మికులసమ్మె అనంతరం భారతదేశానికి గోధుమరవాణా ప్రారంభమై ఈ ఉదయము తొలి అమెరికన్ గోధుమనౌక బొంబాయికి చేరింది. అందులో 16464 టన్నుల గోధుమలున్నాయి.

వచ్చే ఐదువారాల్లోమా 8 లక్షల టన్నులపైగా అమెరికన్ గోధుమ మనదేశానికి చేరగలదనీ అందులో 8 న్నర లక్షల టన్నుల గోధుమ బొంబాయిలోనే దింపబడుతుందనీ అహారశాఖాధికారులంటున్నారు.

—....

మంచాలమీదుగా లారీ ప్రయాణం

నిద్రిస్తున్న తండ్రి. కొడుకు మృతి

హైదరాబాద్, ఏప్రిల్ 4

కడపజిల్లా రాజంపేటలో వేసవి కాలం కాబట్టి రోడ్డుకు ప్రక్కగా మంచాలు వేసుకొని నిద్రిస్తున్న ఒక తండ్రి, కుమారుడు ఒకలారీ వచ్చి ఆ మంచాలను ఢీకొన్న ప్రమాదములో అసువులు బాసారు. బుధవారంనాడు ఈదుర్ఘటన జరిగింది.

మరోఅయిదుగురికి గాయాలు తగిలాయి.



"నెహూర్రా స్మారక నిధి" ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ ఉపసంఘ ప్రథమసమావేశం రాష్ట్రముఖ్యమంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన జరిగినప్పటి చిత్రం.



హైదరాబాద్-ఎ

మంగళవారం ఏప్రిల్ 6

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనము, 7-30 గానమంజరి, 7-45 బి. ఎస్. రాజ అయ్యంగార్, 8-00ఆం-వా, 8-15 విజయవాడ వలె, 8-30 విజయవాడ వలె,

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి 1-30 వాద్యగోష్ఠి: 1-40 హిం-వా, 1-50 తె-వా. 2-00 సుగం సంగీత: సంధ్యా ముఖర్జి,2-10 ఉ-వా, 2-20 మల్లికార్జున్ మన్సూర్,

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 హైదరాబాదు బి వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు బి వలె, 7-30 రేడియో వార్తా వాహిని, 8-00 మీరుకోరిన పాటలు, 8-30 విశ్వవిద్యాలయాలకు, 8-50 టుడే ఇన్ పార్లమెంట్ 8-55 టాపిక్ ఫర్ టుడే, 9-00 ఆం-వా, 9-15 తె - వా, 9-30 రేడియో నాటక సప్తాహం, 10-30 ఆం-వా,

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె. 2-10 తె. విజయలక్ష్మి;

60.12 మీ (4990 కిలో సై)

మ॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జానపద గేయాలు. 7-45 హైదరాబాదు ఎ వలె, 9-15 విశాసతరంగిణి ప్రణాళికలో వైజ్ఞానికపురోగతి డా॥ఎస్.వి. సుబ్బారావు గారితో పరిచయం 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాదు—సి

245.9 మీ (1220 కిలోసై)

వివిధభారతి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయము, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగం, 7-30 గంగూబాయ్ హంగల్: ఖయాల్, 8-00 ఆం-వా, 8-15 ప్రాంజలి, 8-30 పాఠశాలమునిరత్నం: వయొలిన్,

మ॥12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి, 1-30 గానసుధ, 1-40 హిం-వా, 1-50 తె-వా.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 ప్రస్తుతాంశం. 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఫిల్మ్ సంగీతము, 7-45 రేడియో వార్తావాహిని. 8-00 ఉభయ కుశలోపరి, 8-15 లలిత సంగీతం, 8-30 విశ్వవిద్యాలయాలకు. 8-50 విరామ సంగీతం, 8-55 టాపిక్ ఫర్ టుడే, 9-00ఆం-వా, 9-15 ఫోకస్, 9-25 విరామ సంగీతం, 9-30 నాటక సప్తాహము మీరాబాయ్ సంగీత నాటక సమర్పణ బాదా కనకలింగేశ్వరరావు. 10-30 ఆం-వా, 10-35 సూచన, వాతావరణ సూచన ప్రసారసమాప్తి జనగణమన.

నెహూర్రా స్మారకనిధి ప్రాంతీయ ఉపసంఘం ఏర్పాటు

హైదరాబాదు, ఏప్రిల్ 4

నెహూర్రా స్మారకనిధి కాలూకు అఖిలభారతస్థాయి అభిప్రాయంమేర ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి అధ్యక్షుడుగా. ఈదిగువవారు సభ్యులుగా ఒక ప్రాంతీయ ఉపసంఘం ఏర్పాటు చేయబడింది.

శ్రీ యుతులు జి. బ్రహ్మయ్య, ఎన్. రామచంద్రారెడ్డి, ఎస్. ఎన్. లక్ష్మీనరసయ్య, ఎమ్. ఆర్. అప్పారావు, ఆలపాటి వెంకట్రామయ్య, బి. వి. గురుమూర్తి. ఈ ప్రాంతీయసంఘం తొలిసమావేశం మార్చి 25న జరిగింది. నిధి సేకరణకు మార్గాలు, సేకరించవలసిన లక్ష్యం మొత్తమూ, విరాళాలు యిచ్చినవారికి యివ్వవలసిన చిహ్నాలు మొదలయిన విషయాలు పరిశీలించారు. ఇంకా వివరంగా యితర విషయాలనుగూర్చి పనిచేయ వాని కై ముఖ్యమంత్రి అధ్యక్షుడుగా, ప్రధాన కార్యదర్శి; కార్యదర్శిగా ఒక ప్రత్యేక ఉపసంఘం ఏర్పాటు చేయబడింది.

మార్చి 31 వ తేదీన శాసనమండలిలోని కమిటీగదిలో సమావేశమైన ఉపసంఘం, కూపన్‌లు, ఫోల్డర్లు, బేడ్జీలు మొదలయిన వాటిముద్రణకు సంబంధించిన విషయాలను వాటినిప్రదర్శించే విషయాలను తిరిగి పరిశీలించింది. విరాళాలను యిశోధికంగా అందజేయవలసినదిగా ప్రజలకు ముఖ్యమంత్రిద్వారా విజ్ఞప్తి చేయించడానికీ, పత్రికలద్వారా, ఆకాశవాణిద్వారా ఈ పథకాన్ని ప్రచారంచేయడానికి ఈసంఘం నిశ్చయించింది. కలెక్టర్ల అధ్యక్షతను జిల్లా పరిషత్తు ప్రముఖుల ఉపాధ్యక్షతను, యితర ప్రముఖుల సభ్యత్వంక్రింద జిల్లా సంఘాలను ఏర్పాటు చేయాలనికూడా ఈ సంఘం ఉద్దేశించింది.

.....

ఖమ్మం జిల్లాలో పంచాయతీ బహుమానాలు

ఖమ్మం, ఏప్రిల్ 4

ఉత్తమ పంచాయతీ సమితిగా ఎన్నికయిన కల్లూరు పంచాయతి సమితికి ఉత్తమ పంచాయతిగా ఎన్నికయిన కృష్ణవరం గ్రామానికి వరుసన 10వేలు 5 వేలు బహుమానం ఇవ్వబడినట్లుప్రకటించబడింది.

ఈవారంలో జరుపబడిన కుటుంబ నియంత్రణశిబిరమందు 800 వెసక్టమీ ఆపరేషనులు జరిగాయి.

—....

ధనబాద్ వద్ద లాఠీఛార్జి

ధనబాద్, ఏప్రిల్ 4

ఇక్కడికి సమీపానగల జీల్గో రాబొగ్గు గనులకు సంబంధించిన కార్మిక సమ్మెదారులు శుక్రవారం సాయంకాలము అదుపు మీరుతున్న పరిస్థితుల్లో పోలీసులు స్వల్పంగా లాఠీఛార్జి జరిపినట్లు తెలుస్తున్నది. పనుల్లోకి పోదలిచిన కార్మికుల్ని అటకాయించి వారిపై బొగ్గు పెళ్ళలు విసరడం ప్రారంభమైప్పుడు పోలీసులు శాంతి తీసుకోవలసి వచ్చింది.

12 మంది అరెస్టయ్యారు. నిషేధాజ్ఞలు జారీ అయ్యాయి.

ఏప్రిల్ 1 నుండి ఇక్కడ సమ్మె జరుగుతున్నది.

.....

సంస్కృత పండితుడు శ్రీ రాంగేయ పాండే మృతి

వారణాసి, ఏప్రిల్ 4

ప్రముఖ సంస్కృత పండితుడు, యు.పి. శాసనమండలి మాజీ సభ్యుడు నగుపండితరాంగేయపాండేశుక్రవారం నాడు బల్లియా జిల్లా వారి అనుచోట దివంగతులయారు. ఆయన వయస్సు 80. శ్రీ పాండే వ్యాకరణవేత్త. పాలీ భాషా పండితుడుకూడా.

నెహూర్రా స్మారకనిధి

బొలారం లోకల్ రైళ్ళు రాకపోకలు

అర్యా!

సికింద్రాబాదు నుండి బొల్లారము వెళ్ళు లోకల్ రైలు ఒక్క నిర్ణీత సమయమునకు రాక ఆలస్యముగా రావడము, ఆలస్యముగా వెళ్ళడము జరుగుతుంది. ముఖ్యముగా 21-16 గంటలకు సికింద్రాబాదు నుండి బొల్లారము వెళ్ళు రైలుబండి ఎప్పుడు కూడా సరియైన సమయమునకు వెళ్ళక 15-29 నిమిషములు ఆలస్యముగా వెళ్ళడముకద్దు. ఒక్కసారి యీ బండిని రద్దుచేసి గం॥ 22-25 నిమిషములకువెళ్ళు రైలుబండినే విడుతురు. అసలే 19-35 రైలు బండి తర్వాత 21-16 వరకు బొల్లారమునకు ఎట్టి రైలుబండి కూడా లేదు.

ఈ రూటులో మల్కాజిగిరి నుండి అమ్ముగూడ వరకు ఆర్. టి. సి. బస్సులు కూడాలేవు. కేవలము రైలు బళ్ళపై ఆధారపడి ప్రయాణము చేయు యీ ప్రాంతం ప్రజలకు రైళ్ళను సరియైన సమయములో నడిపించక పోవడమువలన ఎంత కష్టముకలుగునో వూహించవచ్చును. రాత్రి డ్యూటీ చేయువారి పరిస్థితి మరీఘోరమైనది.

అందువలన రైల్వే అధికారులు యీ విషయమును సమగ్రముగా పరిశీలించి 19-35 తర్వాత 21-16 లోపున అదనముగా మరియొక రైలుబండిని ప్రవేశపెట్టి ప్రజలకు సహకరింతురనీ, నిర్ణయించిన సమయములలోరైళ్ళను సక్రమముగా నడపగలరని మా ప్రార్థన!"

ఇట్లు

నివాసము:

సఫీల్‌గూడ. ఎస్. పుండరీకవరప్రసాద్

తేది 1-4-1965 (బి.ఎస్. కృష్ణ)

స్వర్ణకారుల సమస్యలు: ప్రభుత్వ నిర్ణయాలు

అర్యా!

నిరుద్యోగులైన స్వర్ణకారులకు పునరావాసము కల్పించుటకు 63-64 సం॥ లకు 20 లక్షల రూపాయలు 64-65 సంలకు 30 లక్షలరూపాయలు కేంద్ర ప్రభుత్వమువారు మన రాష్ట్రప్రభుత్వమునకు మంజూరుచేసియున్నారు.

ఈ మొత్తమును ఏ విధంగా స్వర్ణకారులకు సహాయము చేయవలెనో మరియు ఇతర విధముగా స్వర్ణకారులకు ఉపాధికల్పించవలెనని నిర్ణయించుటకు ప్రభుత్వంవారిచే ఒక పునరావాస సంఘము ఏర్పాటుచేయబడెను. ఈ సంఘము కేవలం సలహానిచ్చినదైనను రాష్ట్ర మంత్రులలో నొకరు ఈసంఘమునకు చైర్మెన్‌గాను, కొంత మంది అధికార, అనధికార సభ్యులు సభ్యులుగా నున్నందున వారి సలహాలను ప్రభుత్వము ఇంతవరకు అమలు జరుపుతున్నది. కాని నవంబరు 18, 19 తేదీలలో జరిగిన చిట్టచివరి సమావేశములో నిర్ణయించిన నిర్ణయమైన, విషయమైన 21 లక్షల రూపాయలు నిరుద్యోగులైన స్వర్ణకారులకు వ్యక్తిగత ఋణములు ఇచ్చునట్లుగాను మిగిలిన 10 లక్షల రూపాయలను సొసైటీలకుఇచ్చు నిర్ణయములను మొదటిసారిగా అమలుజరుపలేదు. ప్రస్తుత ఆర్థికమంత్రి అయిన డా॥ చెన్నారెడ్డి పై కమిటీ నిర్ణయములను తోసివేసి స్వర్ణకారులకు వ్యక్తిగతముగా ఋణములు యిచ్చుట కాకుండా సహకార సంఘములద్వారా మాత్రమే వీలు అగునని నిర్ణయించినారు. ఇది వ్యక్తిగతముగా స్వర్ణకారులకు లాభదాయకముకాదు అను విషయము అనుభవపూర్వకముగా గ్రహించిన పై కమిటీ కొందరు సభ్యులు రాజీనామానొసంగి కమిటీనుండి తొలగిపోయినారు. ఆ పైన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇదివరకు మాదిరిగా కమిటీ నిర్ణయములను అమలు జరుపవలసినదిగా పై సంఘ సభ్యులు విన్నవించుకొనిరి. కాని ముఖ్యమంత్రి పై విన్నపములను తోసివేసి, పారిశ్రామికమంత్రి నిర్ణయమును కూడా తోసివేసిరి.

ఇతర రాష్ట్రములలో కేవలము ఆర్థిక సహాయమేగాక స్వర్ణకారులకు పలువిధములగు సహాయము లభించుచుండగా మన రాష్ట్రమునందు ఈ సహాయము నటుంచి కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిన ధనము కూడా స్వర్ణకారులకు సరిగా లభింపకున్నది. ఈ విషయములో ప్రభుత్వ విధానము చాలా అసంతృప్తిగాయున్నది. పైగా తరచుగా ప్రభుత్వోద్యోగులు మారుట ఉద్యోగులకు యుండు అధికారములు స్పష్టముగా తెలియకపోవుటచేత స్వర్ణకారులకు లభించు కొద్ది సదుపాయములు లభింపక మిగులఆలస్యము అగుచున్నది. అదియుగాక కేంద్రప్రభుత్వం విద్యావిషయములోచేయు సదుపాయములు, వయస్సు విషయంలో మినహాయింపులు ఇంతవరకు అమలుజరుపలేదు.

వ్యక్తిగత ఋణముపట్ల చూపిన వైఖరి, పునరావాస సంఘ సభ్యులు రాజీనామా ఇచ్చినను రాష్ట్రప్రభుత్వము అందులోని విషయమును గ్రహించుకోనందువలన తాలూకాలో, గ్రామములలో ప్రభుత్వ ఉద్యోగులు స్వర్ణకారులకు లేనిపోని విషయములను సృష్టించి, వారిని ఎటులైనను సహకార సంఘములకు ఋణముల ప్రయత్నము మరియు కేంద్ర ప్రభుత్వము తరుచుగా రాష్ట్ర ప్రభుత్వమునకు చేయు జారీలపైనను చర్యతీసుకొనందున ముఖ్యంగా స్వర్ణకారులకు వ్యక్తిగత ఋణములు కావలెనని, తెలంగాణప్రాంత స్వర్ణకారులు, జంటనగర స్వర్ణకారులు కలిసి జరిపిన బ్రహ్మాండ ఊరేగింపులు, సత్యాగ్రహములు, నిరాహారదీక్ష మూడు దినములు జరిపినందువలన, దాని ఫలితమువలన రాష్ట్ర ముఖ్యమంత్రి హామీపైన స్వర్ణకారులు తమ నిరాహారదీక్షను విరమించుకొనిరి. ముఖ్యమంత్రి 1వ ఏప్రిల్ నాడు స్వర్ణకారుల విషయమును మంత్రులతో చర్చించి స్వర్ణకారులకు వ్యక్తిగత ఋణములకు ప్రయత్నము చేయుదుమన్నహామీపైనే స్వర్ణకారులు ఆయా సత్యాగ్రహములు, నిరాహారదీక్షలు విరమించుకొన్నారు.

ఎట్టి పరిస్థితిలోనైనను స్వర్ణకారులకు వ్యక్తిగత ఋణములు కావలెనని మా ప్రార్థన.

ఇట్లు

యం. బాబురావు.

(జంటనగర స్వర్ణకారుల అసోసియేషన్ వర్కింగ్‌కమిటీ మెంబరు)

బి. శ్రీరాములు

(సికింద్రాబాదు విశ్వకర్మ సంఘ ప్రధాన కార్యదర్శి)

యన్. నరసింహ

యం. వి. ఆచారి.

పోలీసు అధికారుల నిర్లక్ష్యం

అర్యా!

నేను భువనగిరినివాసిని. నా సోదరుడు నాకోటి నరసింహ అనునాతడు సైకిలుపై 24-2-65 నాటి రాత్రి 7-30 లకు భువనగిరి-హన్మకొండరోడ్ మీద భువనగిరివైపు వచ్చుచుండగా ఆదేసమయమున ఎదురుగా వచ్చెడి టాంగా ఢీకొని తీవ్రమైన గాయాలకు గురియై సికింద్రాబాదు గాంధీ ఆసుపత్రిలో ఆదేరాత్రి మరణించాడు. టాంగాతోలినవ్యక్తికూడా భువనగిరి నివాసి. టాంగాలో ఆసమయమున మరో 8 మంది ప్రయాణీకులు గలరు. ఈ ప్రమాదమునకు సంబంధించినసాక్షులు గలరు. నేను ఈ వివరములన్నిటిని స్థానిక పోలీసుఅధికారులు యస్. ఐ. నుండి డి.ఎస్.పి. వరకు మనవిచేసి చర్య తీసికొనవలసినదిగా కోరినను నన్ను ఈసడింపులతో మందలించి నిరాకరించారు. నా సోదరుడు పేదవాడు. ఆతనిమరణంతో ఆతనిపిల్లలు, భార్య ఇక్కట్లపాలవుతున్నారు.

ఈవిధముగా పోలీసువారు ఏలాంటి చర్య తీసికొనకపోవడము శోచనీయము. పోలీసుఅధికారులు మరణములు సంభవించే ప్రమాదములు జరిగినను విచారణచేయక నిర్లక్ష్యముచేయుట విధి అనుమానములకు తావిచ్చుచున్నది. ఇప్పటికైనను ప్రభుత్వము జాగుచేయక తగుచర్య ఈ సందర్భమున తీసికొనగలదని ఆశించుచున్నాను

భువనగిరి భవదీయ

7-4-65 నాకోటి చెన్నప్ప



26 వ సంయుక్త వారం

రామదాసు

విజయలక్ష్మి అమీర్‌పేట్

ఆటలు: 6-00, 9-30

10 వ సంయుక్త వారం

డి. వి. ఎస్. ప్రొడక్షన్స్ వారి :

మంగమ్మ శపథం

తా: ఎన్. టి. రామారావు, జమున, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, గిరిజ, రాజవాల, రాజశ్రీ.

బసంత్ నటరాజ్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మార్కుల లిస్టుదిద్ది నందుకు ఏడాది కఠినశిక్ష

గుంటూరు వైద్యవిద్యార్థికి ఉభయ నష్టం

గుంటూరు, ఏప్రిల్ 4

గుంటూరు వైద్య కళాశాలలో సీటు సంపాదించుకోడానికిగాను ఆంధ్ర యూనివర్సిటీ వారు తనకు అందచేసిన పి. యు. సి. మార్కుల లిస్టును తనకు అనుకూలముగా దిద్ది మార్కు కొనిన నేరానికి గాను శ్రీ కె. విశ్రాంత అను వైద్య విద్యార్థికి ఐ. పి. సి. 417,471 సెక్షన్ల కింద గుంటూరు అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఒక ఏడాది కఠిన శిక్ష విధించారు.

అతనికి వైద్య కళాశాలలో వచ్చిన సీటు కూడా రద్దుపరచబడింది.

అక్రమ తూనికలకు శిక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 4

అక్రమ తూనికలు ఉపయోగించిన అభియోగంపై లేపాక్షి నివాసి శ్రీ పువ్వాడ వంశీకరావు వ. సీతారామయ్యను తెనాలి తూనికలు, కొలమానాల ఇన్‌స్పెక్టరు, పానిక్యూట్ చేశారు. లేపాక్షి మునిసిప్ మేజిస్ట్రేటు కేసును విచారించి నిందితునికి రూ. 100 ల జరిమానా విధించారు.

15 వ వారం

అనుపమ ఫిల్మ్స్ వారి:

ఉయ్యాల జంపాల

తా: జగ్గయ్య, కృష్ణకుమారి, గుమ్మడి, చలం, సూర్యకాంతం, రమణారెడ్డి, మీనాకుమారి.

రామేశ్వర్- మీర్జాలగూడ

ఆటలు: 6-00, 9-30

మరియు

రామా టాకీస్- వనపర్తి

తరువాతి మార్పు:

విజయలక్ష్మి- అమీర్‌పేట్

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

నేడే చూడండి!

మాధవి ప్రొడక్షన్స్

పాండవ వనవాసము

దర్శకత్వం. K. రామేశ్వరరావు. నిర్మాత: A. S. R. సంజీవయ్యలు

సాగర్- హైదరాబాద్ ప్రతిరోజు 3 ఆటలు:

ప్యారడైజ్- సికింద్రాబాద్. ప్రతిరోజు 2 ఆటలు:

త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు, ద్వాపర యుగంలో పాండవులు "శ్రీశైల క్షేత్రమును దర్శించి అందుకు నిదర్శనముగా మహాసాధ్వి సీతాదేవి ప్రతిష్ఠించిన "శివలింగం" వగైరాల రెండు రీళ్ళ డాక్యుమెంటరీ చిత్రం "శ్రీశైల క్షేత్రమహిమ" మాధవి ప్రొడక్షన్స్ వారి "పాండవ వనవాసంలో 1-4-వ తేదీ నుండి సికింద్రాబాద్ ప్యారడైజ్‌లో ప్రదర్శించబడుచున్నది.

—వాణి రిలీజ్.

భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ

అరువది వసంతాల చరిత్ర గల జీవితాన్ని గడిపి ఈ వసంతాగమన శుభవేళ వజ్రోత్సవాలను జరుపుకొన్న భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ ఇంతవరకూ సాధించిన ఘనవిజయాలను స్థాలీపులాక న్యాయముగా ఈ చిన్నవ్యాసములో పేర్కొనడము జరిగింది. ఈ సంస్థ ఇంకా ఎన్నో ఘనవిజయాలను సాధించి అధికాహారోత్పత్తి విషయములో ప్రముఖుల స్థానము వహించి, భారతదేశము సిరిసంపదలతోను, పాడిపంటలతోను వర్ధిల్లునట్లు కృషిచేస్తుందనడములో ఏ మాత్రము సందేహములేదు.

1905వ సంవత్సరములో బీహారు రాష్ట్రములో "పూసా" అనే చిన్న గ్రామములో మొట్టమొదట ఈ సంస్థ నెలకొల్పబడింది. ఆనాడు ఈసంస్థలో బహుకొద్దిమంది శాస్త్రజ్ఞులు మాత్రమే పరిశోధనచేసేవారు. ఈనాడు ప్రపంచములోని ఏ వ్యవసాయ పరిశోధనా సంస్థతోనయినా పోల్చదగిన మహాసంస్థగా ఇది అభివృద్ధిచెందినది. మన దేశములో వ్యవసాయ పరిశోధనకు శ్రీకారముచుట్టినది ఈ సంస్థయే.

క్రీ. శ. 1880 వ సంవత్సరములో "ఫామిన్ కమిషన్" వారు కేంద్రములోను వివిధ రాష్ట్రములలోను వ్యవసాయాభివృద్ధికి ఇటువంటి సంస్థను నెలకొల్పవలెనని "ఫామిన్ కమిషన్" వారు సిఫార్సుచేశారు. ఈ సిఫార్సును పురస్కరించుకొని క్రీ. శ. 1881వ సంవత్సరములో "ఇంపీరియల్ డిపార్టుమెంటు ఆఫ్ ఎగ్రికల్చర్" నెలకొల్పబడింది. నేడు వివిధశాఖలుగా విస్తరిల్లిన ఈ భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ అంకురార్పణ దీనితోనే జరిగిందని చెప్పవచ్చును.

మనకు స్వాతంత్ర్యము వచ్చిన తరువాత ఈ సంస్థ పరిశోధనా రంగంలో అనేకవిధముల విస్తృతిచెందినది. ఈ సంస్థ ఐదువిభాగములతో ప్రారంభమై ఈనాడు వ్యవసాయ రంగమునకు సంబంధించిన అనేక ప్రధాన సమస్యలపై 18విభాగములలో సుమారు 700మంది శాస్త్రజ్ఞులు కృషిచేస్తున్నారు. అంతేకాక దేశములోని వివిధ ప్రాంతాలలో వివిధ వాతావరణ పరిస్థితులలోను భూసార పరిస్థితులలోను అనేక పంటలపై పరిశోధనలు ఈ సంస్థ ఆధ్వర్యమున జరుగుతున్నాయి.

ఆత్యాధునికపరికరములతో ఈ సంస్థలో జరుగుతూన్న పరిశోధనలు మన దేశములో అత్యున్నతమైనవి. 200,000కు పైగా గ్రంథములతో, సుమారు 15.0కు పైగా వచ్చేసంచికలతో ఈ సంస్థ యొక్క లైబ్రరీ దేశములోని వ్యవసాయపుస్తక భాండాగారములల్లో కెల్ల మకుటాయమానమైనది. వంశానుగతముగా వచ్చే లక్షణాలను మొక్కలయందు గమనించి వాటిలో మార్పులు కొనిరావడానికి "గామా గార్డెన్"ను ఈ సంస్థ పరిశోధనకయి ఉపయోగించుతూంది.

కీటకములద్వారాను, చీడపురుగుల ద్వారాను పంటలకు ఏ విధమైన నష్టం వాటిల్లుతూన్నదో, వీటిని అరికట్టే మార్గమేమిటో పరిశోధించుటకు ఈ సంస్థ 22,000 రకాల కీటకములను భద్రపరచి పరిశోధనలు కావిస్తూంది. అదే విధముగా మొక్కల తెగుళ్ళను, వాటిని అరికట్టే విధానమును తెలుసుకొనుటకు "మైకాలజీ" విభాగములో 27,000రకాల శిలీంధ్రములను భద్రపరచడము జరిగింది. ఈ సంస్థ సేకరించిన కీటకముల, శిలీంధ్రముల మొత్తం ప్రపంచములో ఏసంస్థతోపోల్చిచూచినా ఉత్తమమైనది.

ఈ సంస్థ తాను స్వయముగా రూపొందించుకొనిన పరిశోధనాకారం క్రమాలు మాత్రమేకాక ఇతర వ్యవసాయ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖలు చేపట్టిన కార్యక్రమాలతో అత్యంతసన్నిహితముగా సహకరించుతూన్నది. ఇంతేకాక, రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్, ఫోర్డుఫౌండేషన్, యు.ఎస్. ఎయిడ్, ఇండో-యుఎస్ టెక్నికల్ కో-ఆపరేషన్ మిషన్, ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థల మొదలయిన ప్రపంచ విఖ్యాత సంస్థల సహకారముతో భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ వ్యవసాయ రంగములో ప్రశంసనీయమైన సేవ దేస్తూన్నది.

పరిశోధనా రంగములో ఈ సంస్థ సాధించిన విజయాలు అత్యున్నత స్థాయికి చెందినవి. ఈ పరిశోధనల ఫలితముగానే ఆరంభములో శ్రీ ఆల్బర్ట్ హోవర్డు అనే మహనీయుడు అయిన సతీమణి శ్రీమతి గేబ్రియల్ ఇరువురూ కలిసి పూసాగోధుమలు అనే ప్రపంచవిఖ్యాతమైన గోధుమరకాలను రూపొందించారు. శిలీంధ్రసంబంధమైన పంటలతెగుళ్లను గురించి పరిశోధనలు గావించి ప్రశంసనీయమైన ఫలితాలను సాధించినవారిలో శ్రీ ఇ. జె. బట్లర్, కీటకములు, తెగుళ్ళనుగురించి పరిశోధనలు కొనసాగించినవారిలో శ్రీ ఇ. మాక్స్‌వెల్-లెఫాయ్. శ్రీ టి. బి. వైజర్ అనే శాస్త్రజ్ఞులు ముఖ్యులు. వ్యవసాయరసాయన శాస్త్రరంగంలో శ్రీ కె. డబ్ల్యు. లెదర్ చేసిన కృషి ప్రశంసనీయమైనది. మన దేశములో పంచదార పరిశ్రమ విషయములో సుప్రసిద్ధమైన కోయంబుత్తూరు రకపు చెరకును సృష్టించి ఒక విప్లవాన్ని గొనివచ్చిన శ్రీ టి.ఎస్. వెంకటరామన్ కృషి అత్యంత శ్లాఘనీయమైనది.

వర్జీనియారకపు పొగాకును సృష్టించి, మనదేశానికి అమూల్యమైన విదేశీమారక ద్రవ్యాన్ని కొనితెస్తూన్న ఘనత ఈసంస్థకే చెందుతుంది. పుష్కలముగా పాలనిచ్చే సాహివాల్ రకపు పాడి పశువులను వృద్ధి చేసిన ఘనత కూడా ఈసంస్థకే దక్కుతుంది.

1938లో భయంకరమైన బీహారు భూకంపానికి తర్వాత ఈ సంస్థ న్యూఢిల్లీకి తరలించబడింది. అటుతరువాతనే న్యూపూసా 700, న్యూపూసా 800వంటి ప్రసిద్ధమైన గోధుమరకాలు సృష్టించబడినాయి. ఇవి ఎకరానికి 40 మణుగుల గోధుమలనిచ్చాయి. ఆ తరువాత న్యూపూసా 809 అనే ప్రపంచ ప్రసిద్ధమైన గోధుమ రకము సృష్టించబడింది. ఈ రకము మూడు విధములయిన తుప్పుతెగుళ్ళను దరిరానీయకుండా విజయము సాధించిన రకము. ఇది ప్రపంచంలోనే అపూర్వమైన పరిశోధనాఫలితము!

సంకరమొక్క జొన్నలో ఈ సంస్థ ఎనిమిదిరకాల మొక్కజొన్నను సృష్టించగలిగింది. మామూలురకాల ద్వారా ఎకరానికి 12 నుండి 14 మణుగుల పంట పండగా ఈ కొత్త సంకర మొక్కజొన్నవిత్తనాలద్వారా ఎకరానికి 75 నుండి 95 మణుగుల పంట పండుతూంది!

పశువులమేతవిషయములో కూడా ఈ సంస్థ గణనీయమైన కృషి చేసింది. ఇక్కడ రూపొందించబడిన "పూసా లెయింట్ నేపియర్ గడ్డి ఎకరానికి ఎకరానికి 200,000 పౌనుల పశువుల మేతనిస్తుంది. ఇదికూడా ప్రపంచంలో ఏ దేశముతో పోల్చిచూసినా అత్యున్నత ప్రమాణమే. ఈ గడ్డిలో పోటీనులు, చక్కెర ఎక్కువగావుండి పశువులకు హితవయినది. పూసా లెయింట్ బెర్సీమ్ కూడా మామూలు రకాల కంటె నూటికి 20నుండి 30 వంతులు ఎక్కువ పంటనిస్తుంది.

అస్ట్రేలియా, మెక్సికో, కీన్యా, అమెరికా, జపాన్, ఫిలిప్పైన్స్ మొదలయిన అనేక దేశాలనుండి అనేకరకాల కూరగాయల, పండ్ల రకాలను ఈసంస్థ మనదేశములో ప్రవేశపెట్టింది.

వ్యవసాయ పరిశోధనారంగములో అణుశక్తిని ఉపయోగించుటకయి 1955వ సంవత్సరములో ఈ సంస్థలో రేడియో ట్రేసర్ లేబొరేటరీలు స్థాపించబడినాయి. అదే విధముగా 1960 లో "గామాగార్డెన్" నెలకొల్పబడింది. ఈ సంస్థ చరిత్రలో ఇది ఒక చరిత్రాత్మకమైన సంఘటన.

న్యూపూసా 886 రకం గోధుమ నూటికి 10 వంతుల పంటను ఎక్కువ ఇవ్వడమేకాక పశువులుకూడా ఈకొత్త రకం గోధుమను పాడుచేయలేవు. ఈ సంస్థ రూపొందించిన పత్తిరకపుఆకులు బాగా నూగుగా వుండుటచే జాసిడ్ దోమలు ఈమొక్కను పాడుచేయలేవు. అదేవిధముగా శాఖ పైభాగమంతా ఎరుపురంగుగా వుండే కొత్తరకము టొమాటోను ఈసంస్థ రూపొందించింది. ఇవిఅన్నీ "రేడియేషన్" సహాయముతో రూపొందించబడినవే, రేడియో ఐసోటోపు ట్రేసర్ సహాయముతో రసాయనికపు పెరుపులను ఏపంటకు ఏప్రమాణంలో వాడవలెనో ఈసంస్థలోని శాస్త్రజ్ఞులు విజయవంతముగా నిర్ణయించగలుగుతున్నారు.

ఈసంస్థ రూపొందించిన టొమాటో పెండ, వంగ, అనస, మోహనం, గింజలు లేని దాకరకాలు మనదేశములో ఎంతో వ్యాప్తికివచ్చాయి. ఇంతవరకూ 27 వివిధ రకాల కూరగాయల రకాలలో అభివృద్ధిచెందిన 16 వంగడాలను వ్యవసాయదారులకు సరఫరా చేయడం జరిగింది.

ప్రధానమైన చీడలనుండి పంటలను సంరక్షించే పద్ధతులను ఈ సంస్థ రూపొందించగలిగింది. ఆహారధాన్యాలను నిలువచేయడానికి ఈ సంస్థ రూపొందించిన సామాన్యమైన సాధనము ఎంతయినా మెచ్చుకోదగినది. వేగిగింజలనుండి తయారుచేసిన ఒక ద్రవ్యముద్వారా మిడుతల దండును అరికట్టే విధానము కూడా ఈ సంస్థ శాస్త్రజ్ఞులు కనిపెట్టినదే.

ఎరువుల వేదను ఏరువుగాను, రీములు వెలిగించడానికి కూడా ఉపయోగించే ఒక సాధనాన్ని ఈ సంస్థ రూపొందించింది.

1958లో ఈ సంస్థ విశ్వవిద్యాలయంగా రూపొందించబడి పోస్టు-గ్రాడ్యుయేట్ శిక్షణకు అవకాశాలు కలిగించబడినాయి. ఇంతవరకూ ఈ సంస్థలో 500 మందికి ఎమ్.ఎస్‌సి, పి.హెచ్‌డి డిగ్రీ ఇవ్వబడినాయి.

నానాటికి పెరిగిపోతూన్న మన జనాభాకు సరిపడిన ఆహారధాన్యాలను మన దేశములోనే పండించుకొనుటకు కావలసిన శాస్త్రీయవిజ్ఞానాన్ని మన ప్రజలకు అందచేయడములో భారత వ్యవసాయపరిశోధనాసంస్థ అద్వితీయమైన పాత్ర వహించగలదనడములో ఏమాత్రము సందేహము లేదు.

(భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ వజ్రోత్సవాలు మార్చి 29 నుండి ఏప్రిల్ 8వరకూ జరిగినవి.)

పాలస్తీనా గోష్ఠిలో చైనా ప్రతినిధికి శ్రీమీనన్ మాడుపెట్టు

కైరో, ఏప్రిల్ 4

ఇక్కడ జరుగుతున్న పాలస్తీనా వ్యవహారాల గోష్ఠిలో తన వ్రసంగానికి అభ్యంతరం పేర్కొన్న చైనా ప్రతినిధివర్గ నాయకునికి భారత ప్రతినిధి శ్రీ వి. కె. కృష్ణమీనన్ మాడుపెట్టు పెట్టారు.

గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ కృష్ణమీనన్ ఆర్థికంగా సాంఘికంగా రాజకీయంగా బలపడి తమ సరిహద్దులపై సంభవించే దురాక్రమణల్ని ఎదుర్కొడానికి పటిష్ఠంగా శాంతి శాముక దేశాలు నిలువడం కర్తవ్యమని పేర్కొన్నారు. అనేక దేశాలలో సామ్రాజ్యవాద శక్తుల వల్ల దురాక్రమణలు సంభవిస్తున్నాయనీ భారత దేశంకూడా ఇటువంటి దురాక్రమణకు గురికావలసి వచ్చిందనీ శ్రీమీనన్ అన్నారు. శ్రీ మీనన్ చైనాపేరైనా ఎత్తలేదు.

వెంటనే చైనా ప్రతినిధివర్గ నాయకుడు వేదికవద్దకు పరుగునవెళ్ళి శ్రీ మీనన్ చైనాను దురాక్రమణదారుగా ఆరోపించారనీ నిజానికి భారతదేశమే దురాక్రమణకు తలపడిందనీ ప్రసంగించడము ప్రారంభించాడు.

అనంతరం శ్రీ మీనన్ చైనా ప్రతినిధి జవాబిస్తూ ఇది పాలస్తీనా గోష్ఠి కాబట్టి చైనా- ఇండియా- సరిహద్దు సమస్యను చర్చకు తేరాదనే భావముతోనే చైనా పేరు కూడా తెత్తలేదనీ అయినా చైనా ప్రతినిధి గుమ్మడికాయల దొంగవలె బుజాలు తడవుకొనడం గమనార్హమనీ అన్నారు. కానన్న వాళ్ళాలు చైనాకే వర్తించేట్లయితే తప్పకుండా స్వీకరించవచ్చునని శ్రీ మీనన్ మాడుపెట్టు పెట్టారు. దానిపై శ్రీమీనన్ చైనాదురాక్రమణగాధరంకూడా సత్ఫలితాలకు విపులపరిచారు మళ్ళీ శ్రీ మీనన్‌కు జవాబివ్వాలని చైనా ప్రతినిధి ప్రయత్నించాడు గానీ నలుగురూ పట్టుకొని ఆపారు. చైనా ప్రతినిధి మళ్ళీ జవాబిచ్చేందుకు అవకాశమిస్తేమాత్రం తానువాకౌట్ చేస్తానని శ్రీ మీనన్ గోష్ఠి నిర్వాహకులకు హెచ్చరించారు.

"అర్లీ బర్డు"

రేపే అమెరికా ప్రయోగించనున్న వ్యాపార ప్రసారాల ప్రథమ ఉపగ్రహం

వాషింగ్‌టన్, ఏప్రిల్ 4

ప్రపంచములో వ్యాపార రీత్యా వార్తా ప్రసారాలకు ఉపయోగపడే మొట్టమొదటి ఉపగ్రహాన్ని అమెరికా ఏప్రిల్ నెల 6వ తేదీన ప్రయోగిస్తుంది. దీనికి "అర్లీ బర్డు" అని పేరుపెట్టారు.

ఉత్తర అమెరికా ఐరోపా దేశాల మధ్య టెలిఫోన్, టెలిగ్రాఫ్ వార్తలు రిలే చేయటానికి అప్పుడప్పుడు టెలివిజన్ ప్రసారాలను రిలేచేయటానికిది ఉపయోగపడుతుంది. 1967 నాటికి ప్రపంచ దేశాలన్నింటినిగలిపే యిటువంటి ఉపగ్రహాల వ్యవస్థ యేర్పాటు పూర్తిఅవుతుందని తెలుస్తున్నది.

ఈ ఉపగ్రహం పీపా ఆకారములో 65 పౌనులు బరువువుంటుంది. భూమికి 22,300 మైళ్ళ ఎత్తున భూమి వేగముతోసమానమైనవేగంతో తిరుగుతూ ఉండేలాగా దీనినిప్రయోగిస్తారు. అందువల్ల ఈఉపగ్రహంభూమిపైనఎప్పుడూ ఒకేచోట ఉన్నట్టుగా కనపడుతుంది. అక్కడనుంచి ఇది భూమినుండి సంకేతాలను అందుకొని తిరిగి ప్రసారము చేస్తూ వుంటుంది.

ఈ ఉపగ్రహం 240 టెలిఫోను సంభాషణలను ఏకకాలంలో ప్రసారం చేయగలదు. టెలిఫోను సంభాషణల ప్రసారానికి ఉపయోగించకుండా ఉన్నప్పుడు దీనిని టెలివిజన్ ప్రసారాల రిలే ఉపయోగించవచ్చును.

గోతిలో పూడుకొని ముగ్గురి కార్మికుల మృతి

కాలికట్, ఏప్రిల్ 4

తాము త్రవ్వుతున్నగోతి పై పెళ్ళ విరిగి తమమీదనే పడినందున అందులోనే సమాధిఅయిన కార్మికులలో ముగ్గురు చనిపోయారు. ఒకరు గాయపడ్డారు. నిన్న ఈ ప్రమాదం వెంగేరి అను గ్రామంలో ఒకఇంటి ప్రవహారిలోపల జరిగింది.

నగరములో నేడు

రంజని (ఎ.జి. ఆఫీసు తెలుగు సాహితీ సమితి ఉగాది సంచిక ఆవిష్కరణోత్సవం నూతన సంవత్సర సమావేశం. సాయంత్రం 5-45 గంటలకు ఎ.జి ఆఫీసు రిక్రియేషన్ క్లబ్బు హాలులో జరుగుతుంది. ఆవిష్కర్త: శ్రీ బాలాంత్రపు వెంకటరావు. ఈ సందర్భమున జరిగే కవి సమ్మేళనంలో మల్లవరపు విశ్వేశ్వరరావు రజని, ఉషశ్రీ, ఉత్పల సత్యనారాయణాచార్య, ముదిగొండ శివప్రసాద్, అన్నాప్రగడ శ్రీ రామమూర్తి పాల్గొంటారు.

వ్యవసాయపరిశోధనాసంస్థ అద్వితీయమైన పాత్ర వహించగలదనడములో ఏమాత్రము సందేహము లేదు.

(భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ వజ్రోత్సవాలు మార్చి 29 నుండి ఏప్రిల్ 8వరకూ జరిగినవి.)

రంజీట్రాఫీఫైనల్ :-

బొంబాయి: 596

హైద్రాబాద్: 75-6

హైద్రాబాద్, ఏప్రిల్ 4

గత ఆరుపర్యాయాలుగా రంజీట్రాఫీ- జాతీయ క్రికెట్ చాంపియన్‌షిప్- గెలుచుకుంటూ, ఏడవ తూరి కూడా ఈ ఘనత సాధించడానికి, నిన్న ఇక్కడ ప్రారంభమైన ఈచాంపియన్‌షిప్ ఫయినల్ మ్యాచ్‌లో గట్టి పునాది వేసిన బొంబాయి జట్టు నేడు ఆట రెండవరోజునే తన విజయావకాశాలను సుదృఢం చేసుకోవడమే కాకుండా అది తమకు ముమ్మాటికి ఖాయమనే అంకాన్నికూడా నిరూపించుకున్నది. ఇందుకు జట్టు నాయకుడు, ఉత్తమ ఆల్‌రౌండర్ నడ్కర్ణీ ప్రధానముగా అభినందనీయుడు.

బొంబాయి, హైద్రాబాదు క్రికెటు సంఘాల జట్లకు మధ్య యిక్కడ ఫతేమైదాన్‌లో కొనసాగిన రంజీట్రాఫీ ఫయినల్ మ్యాచ్‌లో నేడు రెండవ రోజున ఆటనిలుపుచేసే సమయానికి హైదరాబాదు జట్టు మొదటిఇన్నింగ్సులో ఆరువికెట్ల నష్టానికి 75 పరుగులు మాత్రం చేసింది. అంతకు క్రితం బొంబాయిజట్టు ఆలౌటుకు 596 పరుగులు సాధించింది. స్కిప్పర్ బాబూ నడ్కర్ణీ 194 పరుగులు చేశాడు.

నిన్న ఆటముగిసే సమయానికి 188 పరుగులు, 81 పరుగులుచేసి బ్యాట్ చేస్తున్న నడ్కర్ణీ, దివాడ్కర్ లు బొంబాయి మొదటిఇన్నింగ్సును కొనసాగించారు నిన్నటి స్కోరుకు మరో 29 పరుగులు కలిసిన తరువాత బొంబాయి 6వవికెట్ పడింది. అప్పుడు దివాడ్కర్‌నుఆబిద్ అలీక్లీన్ బౌల్ చేయడంజరిగింది. అప్పటికి ఆయన వ్యక్తిగత స్కోరు 48 వుంది. 85 నిమిషాలలో 7 బౌండరలతో ఆయన ఈ స్కోరు సాధించాడు.

లంచ్ విరామ సమయానికి బొంబాయి ఆరువికెట్లకు 528 పరుగులు చేసింది. అప్పటికి నడ్కర్ణీ 189 పరుగులు, దివాడ్కర్ అనంతరం వచ్చిన కొత్తఆటగాడు శంకర్ మోరే 42 పరుగులు చేశారు. రంజీట్రాఫీపోటీలో పాల్గొనడం మోరేకు ఇదే ప్రథమం. ఆలోకామంకడ్ పరీక్షల మూలముగా రాలేకపోయినందువల్ల ఆయన స్థానంలో ఈయనను చేర్చుకున్నారు. అయినప్పటికీమోరేసమర్థంగాబ్యాట్ చేశాడు. నడ్కర్ణీ తన 150 పరుగులను 217 నిమిషాలలో చేశాడు. 14 బౌండరీలు కొట్టాడు. జయరామ్, ఆబిద్ అలీలు వెరి మూడువికెట్లకొప్పునపడగొట్టారు టీ విరామ సమయానికి అరగంట ముందుగా బొంబాయి చివరి వికెటు పడింది.

హైదరాబాదు మొదటి ఇన్నింగ్సును ప్రారంభించారు. వీరు ప్రారంభములో సమర్థమయిన ఆట ప్రదర్శించారు. కాని స్కోరు 14కు చేరుకున్నప్పుడు కులకర్ణీ ఆబిద్ అలీని 6 పరుగులకే బౌల్ చేశాడు. అతని తరువాత అబ్బాస్ అలీబేగ్ వచ్చాడు, ఆయన వ్యక్తిగతంగా 18పరుగులుచేసి నడ్కర్ణీ బౌలింగులో ఎల్. బి. డబ్ల్యు. వల్ల నిష్క్రమించాడు. అప్పటికి స్కోరు 87కు చేరుకున్నది. ఆయన అనంతరం వచ్చిన ఇఫ్తికారుద్దిన్ కొద్దిసేపటికే తిరుగుముఖం పట్టాడు. స్కోరు మరో మూడుమాత్రం పెరిగాక జాలుగుప్తే ఈయనను క్లీన్ బౌల్ చేశాడు. అంతట స్కిప్పర్ జయసింహ ప్రవేశించి ఆయన కూడా ఇఫ్తికారొద్దిన్ వలెనే తిరోగమిత బౌట్ అయ్యాడు. గుప్తే బౌలింగులో రమాకాంత్ దేశాయ్ బంతిపట్టుకోడం వల్ల ఈయన నిష్క్రమించ వలసి వచ్చింది. అప్పటికిస్కోరు 42మాత్రమే మరో 8 పరుగులు చేరాక హైదరాబాదు 5వ వికెటు పడింది. అప్పుడు వెంకటేశ్‌ను నడ్కర్ణీ 18 పరుగులకు క్లీన్ బౌల్ చేశాడు. జయసింహ అనంతరం వచ్చిన మహేంద్రకుమార్, వెంకటేశ్ తరువాత వచ్చిన హామీద్ అహమద్ కలిసి స్కోరును 62కు చేర్చిన ప్పుడు మహేంద్ర బౌటు అయ్యాడు. దివాడ్కర్ బౌలింగులో వాడేకర్ బంతిపట్టుకున్న కారణంగా ఆయన బౌటు అయ్యాడు. అప్పటికి ఆయన 14 పరుగులు చేశాడు. ఆరవవికెట్ పతనానంతరం వహీద్ యార్ ఖాన్ వచ్చాడు. ఆట ముగిసేసమయానికి హైదరాబాద్ స్కోరు 75 (6 వికెట్ల నష్టానికి)కు చేరుకున్నది. హామీద్ అహమద్ 7, వహీద్ యార్ ఖాన్ 8 పరుగులు చేసి బాట్ చేస్తున్నారు. నడ్కర్ణీ, గుప్తేలు చెరి 2 వికెట్ల చొప్పున, కులకర్ణీ, దివాడ్కర్‌లు చెరిఒక వికెటు చొప్పున పడగొట్టారు.

ప్రస్తుత ఆటతీరు దృష్ట్యా హైదరాబాద్‌కు ఇన్నింగ్స్ పరాజయం అనివార్యం కావచ్చు. హైదరాబాదు జట్టు ఫీల్డింగ్ లోపాలు ప్రత్యర్థుల స్కోరు పెరగడానికి బాగా తోడ్పడ్డాయని చెప్పక తప్పదు, సునాయాసమయిన అనేక క్యాచ్‌లను హైదరాబాదు ఆటగాళ్ళు విడిచిపెట్టారు. తత్ఫలితంగా పరిస్థితి వారిచే జారిపోయింది.

వెస్ట్‌ఇండీస్, ఆస్ట్రేలియా రెండవ టెస్ట్ 'డ్రా'

పోర్టుఆఫ్‌స్పెయిన్, ఏప్రిల్ 4

వెస్టు ఇండీస్, ఆస్ట్రేలియా క్రికెట్ జట్లకు మధ్య ఇక్కడ జరిగిన రెండవ టెస్టు మ్యాచ్ నిన్న "డ్రా"తో ముగిసింది. తుది స్కోరు వివరాలు: వెస్టు ఇండీస్ మొదటి ఇన్నింగ్స్: 429; రెండవ ఇన్నింగ్స్: 386. ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్: 516.

నేడే చూడండి!

తా: దారాసింగ్, ప్రవీణ్ చౌదరి, జయంత్, షకీలాబాను భూపాలి, భగ్‌వాన్, ప్రపంచ ప్రఖ్యాత మల్లయుద్ధ నిపుణుడు, బిల్లీ రాబిన్‌సన్.

రచన, దర్శకత్వం: చాంద్. సంగీతం: సి. రాంచంద్ర

పాటలు: హస్రత్ జైపురి.

అశోక్ మనోహర్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 8-30, 6-30 9-30

-జగత్ పిక్చర్స్ రిలీజ్.

విజయవాడలో డేవిస్ కప్ పోటీలు

విజయవాడ, ఏప్రిల్ 4

ఇండియా, వియత్‌నామ్ టెన్నిస్ జట్లకు మధ్య డేవిస్ కప్ "బి" లోను ఫయినల్ మ్యాచులు ఇక్కడ ఆంధ్రీ తెలంగాణా మైదానంలో ఈ నెల 10, 11, 12 వ తేదీలలో జరుగుతాయి. వియత్‌నాం ఆటగాళ్లు ఢిల్లీ, హైదరాబాదులమీదుగా విజయవాడకు చేరుకుంటారు. భారతజట్టులో ప్రేమ్‌జిత్‌లాల్ జైదీప్ ముఖర్జీ, శివప్రకాశ్ మిశ్రా, రామీవెంకటేశన్‌లు పాల్గొంటారు. 9 వ తేదీన డబ్బా జరుగుతుంది.

ప్రకటన

ప్రేమ్‌నగర్, చింతలబస్తీలో నెం॥ 6-8-188నుండి 6-8-190 వరకు గల ఇంటిని ప్రేమ్‌నగర్ కాపురస్తుడగు పెండ నర్సింహ వల్ల బుచ్చమయ్యనుండి కొనుటకు నిశ్చయించిబయానాఇవ్వనైనది. కావున ఈ ఆస్తిపై ఎవరికైన ఏవిధమైన హక్కు, ఆక్షేపణలు ఉన్నఎడల సరియగు డాక్యుమెంట్లతో ప్రకటన తేదీ నుండివారం రోజులలోగా ఈ క్రింది అడ్రసుకు తెలుపగలరు. తదుపరి ఎట్టిఆక్షేపణలు చెల్లవు. చట్టరీత్యా డబ్బుచెల్లించి రిజిస్టరీ చేయించుకోబడును

ఇట్లు

పి. కిష్టయ్య

వగైరా బ్రహ్మయ్య

ఇం- నెం. 6-2-529

చింతలబస్తీ, ఖైరతాబాద్

హైదరాబాద్. (ఆం. ప్ర.)

నేటి రాత్రి

దారాసింగ్ యొక్క నటన మరియు రాక్ ఎన్ రోల్ ప్రదర్శనాన్ని చూచి ఆనందించండి

పింకీ ఫిల్మ్స్:

షేర్ దిల్



తా: దారాసింగ్, ప్రవీణ్ చౌదరి, జయంత్, షకీలాబాను భూపాలి, భగ్‌వాన్, ప్రపంచ ప్రఖ్యాత మల్లయుద్ధ నిపుణుడు, బిల్లీ రాబిన్‌సన్.

రచన, దర్శకత్వం: చాంద్. సంగీతం: సి. రాంచంద్ర

పాటలు: హస్రత్ జైపురి.

అశోక్ మనోహర్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 8-30, 6-30 9-30

-జగత్ పిక్చర్స్ రిలీజ్.

నేడే చూడండి!



తా: అశోక్‌కుమార్, మీనాకుమారి, ప్రదీప్‌కుమార్, మినోముంతాజ్, మహమూద్, నూతన కారకోళనా.

దర్శకత్వం: కేదార్ శర్మ. సంగీతం: రోషన్.

పాటలు: సాహిర్

నౌరంగ్ మినర్వా

హైదరాబాదు సికింద్రాబాద్

ఆటలు: 8-15, 6-30, 9-30

—విజయ రిలీజ్.

కమల్ రాజేశ్వర్

హైదరాబాద్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-00, 5-45, 9-30.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at Glkonda Printing Press, Hyderabad(A)